
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

థాయలాండ్ పర్యటనలో సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లు అందించిన ప్రధాని మోదీ..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 05 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 63/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## హెచ్‌సీయూ వివాదంపై మంత్రుల కమిటీ

### సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

### నేటి నుంచే అన్ని వర్గాలతో కమిటీ చర్చలు

కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది.

2

### పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు.. ఏపీ పీజీసెట్ 2025

## నోటిఫికేషన్ విడుదల!

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 యూనివర్సిటీలు, వాటి అనుబంధ పీజీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంసీజే, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంఎస్సీటెక్ తదితర పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 (ఏపీ పీజీసెట్) నోటిఫికేషన్ విడుదలైంది..






## బెంగళూరులో పర్యటించిన ఏపీ పురపాలకశాఖ మంత్రి

## నారాయణ బృందం

**బెంగళూరు:** ఏపీ పురపాలక మంత్రి నారాయణ బృందం శుక్రవారం బెంగళూరులో పర్యటించింది. అక్కడ ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌లు, రియల్టర్స్‌తో మంత్రి నారాయణ బృందం సమావేశమైంది. స్థిరాస్తి వ్యాపారం అభివృద్ధి కోసం తీసుకున్న మోడల్స్‌ను అధికారులతో కలిసి మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమరావతిలోనూ ప్రైవేటు సంస్థల ద్వారా రియల్ ఎస్టేట్ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ బెంగళూరులో పర్యటించారు. మంత్రి వెంట సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, పలువురు అధికారులు ఉన్నారు.

2

### ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర..

జనసేన, బీజేపీకి ఎన్నంటే..



### మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని..

# పనిచేస్తా..!!

నియోజకవర్గ ప్రజల కోసం దాదాపు 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నా..

- 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలో పేదలకు ఇళ్ల పట్టాలు అందజేత
- మంగళగిరిలో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించారు..మీకోసం అహర్నిశలు కృషి చేస్తున్నా..
- సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరికి నేను ప్రత్యేకంగా ఇచ్చిన ఒక్కో హామీని నెరవేర్చే పనిలో ఉన్నాను
- ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తాం..సరిగ్గా ఏడాదికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తాం
- 'ఎన్టీఆర్ సంజీవని' పేరుతో మంగళగిరి, తాడేపల్లిలో క్లినిక్‌లు ఏర్పాటు చేశాం..
- దుగ్గిరాలలోనూ మొబైల్ క్లినిక్ పెట్టి ఉచిత చికిత్సలతో పాటు మందులు అందిస్తున్నాం..
- నీటి సమస్య ఉంటే ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్నాం..
- నిరుపేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేశాం : మంత్రి నారా లోకేశ్

2 లో



**మంగళగిరి:** మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం దాదాపు 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలో పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. "మంగళగిరిలో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించారు. మీకోసం అహర్నిశలు కృషి చేస్తున్నా. సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరికి నేను ప్రత్యేకంగా ఇచ్చిన ఒక్కో హామీని నెరవేర్చే పనిలో ఉన్నాను. ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తాం. సరిగ్గా ఏడాదికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తాం. 'ఎన్టీఆర్ సంజీవని'



### వామనరావు దంపతుల హత్య కేసు.. 3 వారాల్లో రికార్డులు

## అందజేయండి

: సుప్రీంకోర్టు

**ఢిల్లీ:** తెలంగాణకు చెందిన న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీబీఐ విచారణ జరపాలన్న పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కేసుకు సంబంధించి వీడియోలు సహా అన్ని పత్రాలు తమ ముందుంచాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. రికార్డులను పరిశీలించి సీబీఐ విచారణపై నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈమేరకు ధర్మాసనం.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. 3 వారాల్లో రికార్డులు అందజేయాలని ఆదేశించింది. విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

### నాగాంజలి కుటుంబానికి అండగా ఉంటాం...

# న్యాయం చేస్తాం..!!

### ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యపై స్పందించిన పవన్ కల్యాణ్

- ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరం
- విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఆమె ఆత్మహత్యకు కారకుడిపై చట్టప్రకారం చర్యలుంటాయి
- విద్యార్థినులు, యువతుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది
- ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి మృతి పట్ల హోంమంత్రి అనిత స్పందించారు
- నాగాంజలికి కాపాడేందుకు వైద్యులు ఎంతో ప్రయత్నించారు
- కాపాడాలనే తపన మాది.. శవరాజకీయాలు చేయాలనే ఆత్రుత విపక్షాలది
- ఆమె మృతి బాధాకరం..: హోంమంత్రి అనిత



**అమరావతి:** రాజమహేంద్రవరంలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఆమె ఆత్మహత్యకు కారకుడిపై చట్టప్రకారం చర్యలుంటాయని తెలిపారు. నాగాంజలి సూసైడ్ నోట్ మేరకు ఇప్పటికే ఆస్పత్రి ఏజీఎం దీపక్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు పవన్ తెలిపారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి మృతి పట్ల హోంమంత్రి అనిత స్పందించారు. ఆమె మృతి బాధాకరమన్నారు. "నాగాంజలికి కాపాడేందుకు వైద్యులు ఎంతో ప్రయత్నించారు. కాపాడాలనే తపన మాది.. శవరాజకీయాలు చేయాలనే ఆత్రుత విపక్షాలది. నాగాంజలి కుటుంబానికి అండగా ఉంటాం. న్యాయం చేస్తాం"అని మంత్రి అన్నారు.

### ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్

## చరిత్రలో మిగిలిపోతారు

### సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై వైకాపా అధ్యక్షుడు జగన్ స్వయంగా సంతకం చేశారు

- ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా జగన్ తనకు ఇవ్వలేదు..
- విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్‌డీడ్ కింద ఇచ్చారు
- ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని ఆయన కోర్టుకు వెళ్లారు
- స్వయంగా తల్లినే జగన్ మోసం చేస్తున్నారు..
- జగన్‌కు విశ్వసనీయత ఉందో..లేదో.. వైకాపా వారే ఆలోచించాలి : షర్మిల

**అమరావతి :** సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై వైకాపా అధ్యక్షుడు జగన్ స్వయంగా సంతకం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా జగన్ తనకు ఇవ్వలేదని చెప్పారు. "విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్‌డీడ్ కింద ఇచ్చారు. ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని ఆయన కోర్టుకు వెళ్లారు. స్వయంగా తల్లినే జగన్ మోసం చేస్తున్నారు. తల్లిపై కేసు వేసిన కుమారుడిగా.. మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా ఆయన చరిత్రలో మిగిలిపోతారు. జగన్‌కు




విశ్వసనీయత ఉందో..లేదో.. వైకాపా వారే ఆలోచించాలి" అని షర్మిల వ్యాఖ్యానించారు.

# హెచ్‌సీయూ వివాదంపై మంత్రుల కమిటీ

## నేటి నుంచే అన్ని వర్గాలతో కమిటీ చర్చలు...సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

**కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది.**

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు. కమిటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించగా.. అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు.



దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది. "1975లో హెచ్‌సీయూకు కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీ భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం.. సర్వే నంబరు 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదు. ఈ భూమి ఎప్పుడూ హెచ్‌సీయూలో అంతర్భాగం కాదు. గతంలో ఉన్న వివాదంపై హైకోర్టు తీర్పు అనంతరం.. ప్రభుత్వం ఆ భూమిని టీజీఐఐసీ అభ్యర్థన మేరకు ఆ సంస్థకు కేటాయించింది. పూర్తిగా ప్రభుత్వానికి చెందిన ఈ భూమిలో భారీ పెట్టుబడులకు అవకాశం కల్పించడం వల్ల సుమారు 5 లక్షల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా" అని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై భారాస, భాజపా సహా పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు కూడా చేశాయి. దీంతో కేంద్ర అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. తాజాగా గురువారం సుప్రీంకోర్టు కూడా ఈ భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. వివాద పరిష్కార దిశగా దృష్టి సారించి మంత్రుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ శుక్రవారం నుంచే వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చలు జరపనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# మంగళగిరి ప్రజలను... గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా..!!

**(మొదటిపేజి తరువాయి)** పేరుతో మంగళగిరి, తాడేపల్లిలో క్లినిక్‌లు ఏర్పాటు చేశాం. దుగ్గిరాలలోనూ మొబైల్ క్లినిక్ పెట్టి ఉచిత చికిత్సలతో పాటు మందులు అందిస్తున్నాం. నీటి సమస్య ఉంటే ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్నాం. నిరుపేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేశాం" అని మంత్రి లోకేశ్ వివరించారు.

## థాయ్‌లాండ్ పర్యటనలో సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లు అందించిన ప్రధాని మోదీ..

థాయ్‌లాండ్ టూర్‌లో బిజీబిజీగా ఉన్నారు ప్రధాని మోదీ. పొరుగు దేశాల లీడర్లతో వరుసగా భేటీ అయ్యారు. బ్యాంకాక్ వేదికగా జరిగిన 6వ బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొన్నారు



ప్రధాని మోదీ. దక్షిణ, ఆగ్నేయాసియాకు చెందిన ఏడు దేశాల ప్రధానులు సదస్సుకు హాజరయ్యారు. వీరందరికీ..థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో స్వాగతం పలికారు. పరస్పర సహకారం, ఆర్థికాభివృద్ధిపై సదస్సులో చర్చించారు. బిమ్‌స్టెక్ సదస్సుకు ముందు మయన్మార్ మిలటరీ నేతను కలిశారు ప్రధాని మోదీ. భూకంపంతో తీవ్రంగా నష్టపోయిన మయన్మార్‌కు అండగా నిలబడతామని, అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్‌ను కలిశారు. బంగ్లాలో భారతీయులకు రక్షణ, పరస్పర సహకారంపై చర్చించారు. థాయ్‌లాండ్ పర్యటనలో ప్రధాని మోదీ సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లను అందించారు.

**నెమలి, దియా (లాంప్)తో థాయ్‌లాండ్ మాజీ ప్రధానికి బహుమతి...** ప్రధాని మోదీ థాయ్‌లాండ్ మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రాకు నెమలి, దియాతో కూడిన బహుమతిని అందించారు. దీనికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన నెమలి, దియా (నూనె దీపం)తో కూడిన ఇత్తడి ఉర్లి సాంప్రదాయ ఇత్తడి చేతిపనుల కళాఖండం, ఇది స్వచ్ఛత, సానుకూలత, సమృద్ధిని సూచిస్తుంది. సాంప్రదాయకంగా ఆచారాలు, పండుగ అలంకరణలకు ఉపయోగించే ఈ ఉర్లి తరచుగా నీరు, పువ్వులు లేదా తేలియాడే కొవ్వొత్తులతో నిండి ఉంటుంది. అయితే దియా (నూనె దీపం) దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది.

**థాయిలాండ్ రాజుకు బుద్ధ బహుమతి:** థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాకు ఇత్తడి శరనాథ్ బుద్ధను బహుకరించారు ప్రధాని మోదీ. దీనికి ఎంతో ప్రత్యేకత ఉంది. ధ్యాన ముద్రలో ఉన్న సారనాథ్ బుద్ధుని ఇత్తడి విగ్రహం, సారనాథ్ శైలి నుండి ప్రేరణ పొందిన బౌద్ధ ఆధ్యాత్మికత, భారతీయ చేతిపనుల అద్భుతమైన ప్రాతినిధ్యం, బీహార్ నుండి ఉద్భవించిన ఈ విగ్రహం, దాని ప్రశాంతమైన వ్యక్తీకరణ, సంక్లిష్టమైన వివరణాత్మక వస్త్రం, ఐకానిక్ కమల పీఠంతో గుప్త, పాల కళా సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ధ్యాన ముద్ర భంగిమ లోతైన ధ్యానం, అలాగే శాంతిని సూచిస్తుంది. బుద్ధుడు పద్మాసనంలో కూర్చుని జ్ఞానం, కరుణను ప్రసరింపజేస్తాడు. దివ్య శక్తులు, పూల ఆకృతులతో అలంకరించిన ప్రభావళి, దైవిక ప్రకాశాన్ని సూచిస్తుంది. విగ్రహాన్ని ఆధ్యాత్మిక మండలంగా మారుస్తుంది. దీంతో పాటు మరెన్నో బహుమతులు అందించారు మోదీ.

అలాగే ప్రధాని మోదీ సిల్క్ బ్రొకేడ్ శాలువాను థాయ్‌లాండ్ రాజుకు బహుమతిగా అందజేశారు. ఉత్తరప్రదేశ్ నుండి ముఖ్యంగా వారణాసి (బనారస్) నుండి వచ్చిన బ్రోకేడ్ సిల్క్ శాలువా భారతదేశ గొప్ప నేత సంప్రదాయానికి ఒక కళాఖండం. అత్యుత్తమ పట్టుతో తయారు చేసినది. శాలువాలో ప్రకాశవంతమైన రంగుల పాలెట్, ఎరుపు, నీలం, ఆకుపచ్చ, పసుపు రంగులు ఆనందం మరియు శుభాన్ని సూచిస్తుంది. అయితే గులాబీ, మెజెంటా, బంగారం రంగులలో విస్తృత అలంకార రాజ స్పర్శను జోడిస్తుంది.


**ఇత్తడి డోక్రా పీకాక్ థీమ్డ్ బోట్:** డోక్రా బ్రాస్ నెమలి పడవ. గిరిజన రైడర్‌తో, ఛత్తీస్‌గఢ్ గిరిజన వర్గాల నుండి ఉద్భవించిన సాంప్రదాయ భారతీయ లోహ చేతిపనులకు అద్భుతమైన ఉదాహరణ. పురాతన లాస్ట్-మైనపు కాస్టింగ్ టెక్నిక్ ఉపయోగించి తయారు చేసిన ప్రతిది కూడా చేతితో తయారు చేసినది. అందుకే ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది.

# బెట్టింగ్ కేసులో నెక్స్ట్ టార్గెట్ ఎవరు..?

## సిట్ ఎలాంటి ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది..?

**బెట్టింగ్ యాప్‌ల భరతం పట్టేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. సిట్‌తో దాని మూలాలను పెకలించేందుకు లోతైన ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశించింది. 90రోజుల్లో బెట్టింగ్ యాప్స్ అంతు చూడాలని నిర్ణయించుకుంది. మరి అంతర్జాతీయ మాఫియాతో లింకులున్న బెట్టింగ్ యాప్స్‌ను మన చట్టాలతో కొట్టాగలమా...? సిట్ ఎలాంటి ప్లాన్‌తో ముందుకు పోతోంది..?**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో త్వరలో సెలబ్రిటీలకు పోలీసులు నోటీసులు జారీ చేయబోతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించి ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. వాటిని దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని




ఏర్పాటు చేశారు డీజీపీ. తెలంగాణలో ఆన్‌లైన్ బెట్టింగులు నిరోధించేందుకు తగిన మార్గాలను సిట్ బృందం అన్వేషిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులపై సమీక్ష కోసం త్వరలో దర్యాప్తు అధికారులను పిలువనున్నారు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖా గోయెల్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (%హా×ు%) భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు తొలి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో ఎస్ఐటీ సభ్యులైన ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ప్రొవిజన్స్ %డ% లాజిస్టిక్స్ ఎం. రమేష్, ఇంటెలిజెన్స్ ఎస్పీ సింధు శర్మ, ఈఓడబ్ల్యూ ఎస్పీ కె. వెంకట లక్ష్మి, అడిషనల్ ఎస్పీ ఎస్. చంద్రకాంత్, ఈఓడబ్ల్యూ, సీఐడీ డీఎస్పీ ఎం. శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో, రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులను పరిశీలిస్తున్న దర్యాప్తు అధికారులను హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయానికి పిలిపించేందుకు సిద్ధమవుతున్నారు. బెట్టింగ్ యాప్ కేసులకు సంబంధించిన ఫైల్స్ తోపాటు సంబంధిత సమాచారాన్ని నిర్దేశిత ఫార్మాట్‌లో తీసుకురావాల్సిందిగా ఆదేశించారు. సిట్ ఈ కేసుల దర్యాప్తును సమీక్షించి, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (%హాశీం%) రూపొందించి, దర్యాప్తు అధికారులకు మార్గదర్శకాలను అందించనుంది. అనంతరం, ఇతర సంబంధిత ప్రభుత్వ సంస్థలతో సమావేశాలు నిర్వహించనుంది. ఈ ఐదుగురు సభ్యులున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి కేటాయించిన కేసు తోపాటు బదిలీ చేసిన అన్ని ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులపై సమగ్రమైన నిర్దిష్ట కాలపరిమితిలో దర్యాప్తు చేపట్టనున్నారు. అదనంగా, ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవస్థను విశ్లేషించి, దాన్ని ప్రోత్సహించే అంశాలను గుర్తించి, తగిన సంస్కరణలను సూచించనుంది. దీంతో పాటు న్యాయపరమైన నిబంధనలు, నియంత్రణలు, ఆంక్షలను పరిగణనలోకి తీసుకుని, ఆన్‌లైన్ గేమింగ్ సంస్థాపన, ప్రచారం, ప్రకటనలను నిరోధించేందుకు అవసరమైన చట్టపరమైన మార్గాలను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థలు ఎస్ఐటీకి పూర్తి సహాయాన్ని అందించాల్సిందిగా సిట్ అధికారులు కోరారు. 90 రోజులలోపు తుది నివేదికను తెలంగాణ ప్రభుత్వానికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు సమర్పించనున్నారు. ఇప్పటికే పంజాగుట్టతోపాటు మియాపూర్ పోలీస్ స్టేషన్లలో సెలబ్రిటీలపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై త్వరలోనే సెలబ్రిటీలకు పోలీసులు నోటీసులు జారీ చేయబోతున్నారు. బెట్టింగ్ ఆప్‌లను ప్రమోట్ చేసిన 25 మంది సెలబ్రిటీలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇప్పటికే పలువురు పోలీసుల ఎదుట హాజరై, తమ స్టేట్‌మెంట్లను సైతం వచ్చారు. తాజాగా వీరికి సైతం మరోసారి నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది సిట్.

# శ్రీరామ నవమికి బ్యాంకులకు సెలవు ఎప్పుడు..

## ఏప్రిల్ 5 లేక 6న!




**శ్రీరామనవమతి ఏప్రిల్ 5న లేదా 6న అనే సందేహం చాలా మందిలో ఉంది. అలాగే బ్యాంకులు ఏ రోజు మూసి ఉంటాయన్నది మరో సందేహం. అసలు పండగ 5వ తేదీ వస్తుందా..? లేదా 6వ తేదీ వస్తుందా? రామ నవమి హిందూ మతంలో ఒక ముఖ్యమైన పండుగ..**

రామ నవమి హిందూ మతంలో ఒక ముఖ్యమైన పండుగ. దీనిని శ్రీరాముని జన్మదినోత్సవంగా జరుపుకుంటారు. ఈ పండుగను చైత్ర మాసంలోని శుక్ల పక్షంలో తొమ్మిదవ రోజున జరుపుకుంటారు. ఇది సాధారణంగా మార్చి-ఏప్రిల్ నెలలో వస్తుంది. ఈ రోజున భక్తులు ఉపవాసం ఉంటారు. రామాయణం పఠిస్తారు. అలాగే భజనలు, కీర్తనలు నిర్వహిస్తారు. దేవాలయాలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. శ్రీరామనవమతి ఏప్రిల్ 5న లేదా 6న అనే సందేహం చాలా మందిలో ఉంది. అలాగే బ్యాంకులు ఏ రోజు మూసి ఉంటాయన్నది మరో సందేహం. అసలు పండగ 5వ తేదీ వస్తుందా..? లేదా 6వ తేదీ వస్తుందా? కానీ బ్యాంకు మూసి ఉండేది 6వ తేదీ. ఎందుకంటే 6వ తేదీనే శ్రీరామనవమి. ఆ రోజు ఆదివారం వస్తుంది. సాధారణంగా దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

**ఏప్రిల్ లో బ్యాంకులకు సెలవుల జాబితా**

ఏప్రిల్ 5 –తెలంగాణలో బాబు జగ్జీవన్ రామ్ పుట్టినరోజు సందర్భంగా బ్యాంకులకు సెలవు.
ఏప్రిల్ 6 (శ్రీరామనవమి)– ఆదివారం దేశ వ్యాప్తంగా బ్యాంకులు బంద్.
ఏప్రిల్ 10 – మహావీర్ జయంతి సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాల్లో సెలవులు.
ఏప్రిల్ 12 – రెండో శనివారం
ఏప్రిల్ 13 –ఆదివారం సందర్భంగా బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 14–అంబేద్కర్ జయంతి, బిహు, తమిళ సంవత్సరం సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు.
ఏప్రిల్ 15–బెంగాలీ న్యూ ఇయర్ సందర్భంగా అసోం, వెస్ట్ బెంగాల్ సహా పలు బ్యాంకులకు హాలీడే.
ఏప్రిల్ 18 – గుడ్‌ఫ్రై డే సందర్భంగా పలు ప్రాంతాల్లో బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 20 – ఆదివారం సందర్భంగా బ్యాంకులు బంద్.
ఏప్రిల్ 21 – గరియా పూజ సందర్భంగా త్రిపురలో బ్యాంకులకు సెలవు.
ఏప్రిల్ 26 – శనివారం సందర్భంగా సెలవు.
ఏప్రిల్ 27 –ఆదివారం సందర్భంగా సెలవు.
ఏప్రిల్ 29–భగవాన్ పరశురామ్ జయంతి సందర్భంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 30–బసవ జయంతి, అక్షయ తృతీయ సందర్భంగా కర్ణాటకలో బ్యాంకులు బంద్.

## పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు.. ఏపీ పీజీసెట్ 2025

# నోటిఫికేషన్ విడుదల!




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 యూనివర్సిటీలు, వాటి అనుబంధ పీజీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంసీజే, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంఎస్సీటెక్ తదితర పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 (ఏపీ పీజీసెట్) నోటిఫికేషన్ విడుదలైంది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, వాటి అనుబంధ పీజీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 (ఏపీ పీజీసెట్) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది ఈ ప్రవేశ పరీక్షను తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమైంది. మే 5వ తేదీతో దరఖాస్తు ప్రక్రియ ముగియనుంది.

**ప్రవేశాలు కల్పించే యూనివర్సిటీలు ఇవే..**

ఆంధ్ర యూనివర్సిటీ (విశాఖపట్నం)
డా.బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ (శ్రీకాకుళం)
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ (తిరుపతి)
డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ (కర్నూలు)
శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ(అనంతపురం)
ద్రవిడియన్ యూనివర్సిటీ (కుప్పం)
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు)
కృష్ణా యూనివర్సిటీ (మచిలీపట్నం)
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి)
ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ (రాజమహేంద్రవరం)
యోగి వేమన యూనివర్సిటీ (కడప)
క్లస్టర్ యూనివర్సిటీ (కర్నూలు)
రాయలసీమ యూనివర్సిటీ (కర్నూలు)
ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం యూనివర్సిటీ (ఒంగోలు)
విక్రమ సింహపురి యూనివర్సిటీ (నెల్లూరు)
జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపూర్- ఆయిల్ టెక్నలాజికల్ అండ్ ఫార్మాస్యూటికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (తిరుపతి)

పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ %-% 2025 (ఏపీ పీజీసెట్) రాసే విద్యార్థులు సంబంధించిన సబ్జెక్టులతో బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణత లేదా చివరి ఏడాది పరీక్ష రాస్తున్నవారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్ కేటగిరీలకు రూ.850, బీసీలకు రూ.750, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.650 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఏపీ పీజీసెట్ 2025లో వచ్చిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 17 విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ పీజీ కాలేజీల్లో 150కి పైగా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. రాత పరీక్ష కంప్యూటర్ ఆధారిత(సీబీటీ) ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది. యూనివర్సిటీ వారీగా అందుబాటులో ఉన్న సీట్లలో 85 శాతం సీట్లు స్థానిక విద్యార్థులకే కేటాయిస్తారు. పీజీసెట్ రాత పరీక్షను మూడు కేటగిరీలుగా నిర్వహిస్తారు. ఆర్ట్స్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్.. కేటగిరీ 1లో, కామర్స్ అండ్ ఎడ్యుకేషన్.. కేటగిరీ 2లో, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి పరీక్ష కేటగిరీ 3 కింద నిర్వహిస్తారు.

**ముఖ్యమైన తేదీలు..**


ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: ఏప్రిల్ 02, 2025.
ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: మే 05, 2025.
రూ.1000 ఆలస్య రుసుముతో దరఖాస్తులు: మే 15, 2025.
రూ.2000 ఆలస్య రుసుముతో దరఖాస్తులు: మే 21, 2025.
రూ.4000 ఆలస్య రుసుముతో దరఖాస్తులు: మే 24, 2025.
రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తు చివరి తేదీ: మే 25, 2025.
హాల్ టికెట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: మే 30, 2025.
ప్రవేశ పరీక్ష తేదీలు: జూన్ 9 నుంచి 13 వరకు

# ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర..

## జనసేన, బీజేపీకి ఎన్నంటే..

**ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ జోరుగా సాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, లేటెస్టుగా మరో 38 మార్కెట్ కమిటీలకు నియామకాలను ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 38 మార్కెట్ కమిటీలకు కొత్త ఛైర్మన్లను నియమిస్తూ గెజిట్ విడుదల చేసింది ప్రభుత్వం.**

ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ జోరుగా సాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, లేటెస్టుగా మరో 38 మార్కెట్ కమిటీలకు నియామకాలను ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 38 మార్కెట్ కమిటీలకు కొత్త ఛైర్మన్లను నియమిస్తూ గెజిట్ విడుదల చేసింది ప్రభుత్వం. ఇందులో తెలుగుదేశం పార్టీకి చెందిన 31 మంది నేతలకు, జనసేనకు చెందిన ఆరుగురికి, బీజేపీ తరపున ఒక్కరికి అవకాశమిచ్చారు. మరోవైపు మిగిలిన మార్కెట్ కమిటీలకు కూడా త్వరలోనే ఛైర్మన్లను ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకాలు పూర్తయ్యాయి. ఇందులో 37 చోట్ల టీడీపీకి చెందినవారికి, 8 చోట్ల జనసేన నేతలకు, 2 చోట్ల బీజేపీ నేతలకు పదవులు దక్కినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.




గతంలో 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేశారు. తాజా నియామకాలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 85 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామక ప్రక్రియ పూర్తయింది. మిగిలినవాటిపై కూడా ప్రభుత్వవర్గాల్లో చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. చాలా రోజులుగా ఈ జాబితా కోసం కూటమి లోని మూడు పార్టీల నేతలు వేచి చూస్తున్నారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత జాబితాను ప్రకటించారు. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి తుది ఎంపిక చేసినట్లు కూటమి నేతలు వెల్లడించారు. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను కూడా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. నామినేటెడ్ పదవుల కోసం కేవలం టీడీపీ నుంచే భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మూడు పార్టీలకు ప్రాధాన్యత %-% సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను లెక్కలోకి తీసుకుని తాజా జాబితాను ప్రకటించారు.

# మురికి నీరు తాగేదేలా..!

**కుళాయిలకు మురుగు నీరు సరఫరా**

**పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు**



**దేవనకొండ ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ఉన్న కాలనీలో శుక్రవారం ఉదయం మంచినీళ్ళ కుళాయిలకు కలుషితమైన మురుకి నీరు సరఫరా కావడంతో కాలనీవాసులు పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ త్రాగడానికి మురికి నీరు దుర్వాసన వస్తుండటంతో తాగేదేలా అని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి రోగాలు రాకముందే మండల అధికారులు స్పందించి మంచినీరు సరఫరా చేయాలని కాలనీవాసులు కోరారు

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను
# విజయవంతం చేయండి

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు**

**మహబూబాబాద్ ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను 2025 ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే




ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయ వంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణలో పోరాడుతుంది అని అన్నారు.విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా నడిపిస్తుందని నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చి అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతన విద్యా విధానం- 2020 తీసుకువస్తుందన్నారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండిరగ్ స్కాలర్‌షిప్స్ ఫీజురీయంబర్స్ విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, స్వంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని నిరంతరం పోరాడుతుంద న్నారు. కేవలం పోరాటాలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని ఖమ్మంలో వరదలు వచ్చిన సందర్భంలో వాలంటీర్లుగా సేవలు అందించింది అని అన్నారు. కరోనా సందర్బంలో రెడ్ వాలంటీర్లు పేరుతో ఐసోలేషన్ కేంద్రాలలో సేవలు అందించింది అని అన్నారు.. కరోనా బాధితులకు భోజనాలు అందించి సేవ కార్యక్రమాలు నిర్వహించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకు, అనేక అంశాలపై అవగాహన సదస్సులు, మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్టులు, రక్తదాన శిబిరాలు, శ్రమదానాలను నిర్వహిస్తుంది. విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయోద్యమ వీరుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా సెమినార్లు, బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. శ్రమ సంస్కృతి లో భాగంగా కార్మికుల, వ్యవసాయ కార్మిక, రైతాంగ పోరాటాలలోనూ పాల్గొంటూ వారికి మద్దతుగా నిలుస్తుంది. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని, కులనిర్మూలన, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి పరిరక్షణకై పాటుపడుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ 5వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, మేధావులు, సామాజిక వేత్తలు అందరూ కలసి జయప్రదం చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మహబుబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్,జిల్లా నాయకులు మహేష్,వినోద్,ప్రమోద్,ప్రకాశ్,పంకాజ్ ,ప్రమీల,వినీషా పాల్గోన్నారు.

## సహజ యోగాతో వ్యక్తిత్వ
# సంపూర్ణ వికాసం

**జగ్గయ్యపేట ఏప్రిల్04 సూర్య న్యూస్ :** సహజయోగాన్ని ఆచరించటం ద్వారా ప్రతి ఒక్కరిలో మంచి లక్షణాలు అలవడతాయని సహజ యోగ ధ్యాన కేంద్రం రాష్ట్ర



కోఆర్డినేటర్ కల్లూరి రామ కృష్ణ అన్నారు.శ్రీ మాతాజీ నిర్మలాదేవి సహజయోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4నుంచి ప్రారంభమై 10వ తేదీ వరకూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో జరగనున్న సహజ యోగ చైతన్య ప్రచార రథ యాత్ర తెలంగాణా రాష్ట్రం నుంచి ఎన్‌టిఆర్ జిల్లాలోని జగ్గయ్యపేటకు శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ యాత్ర నందిగామ,కంచికచర్ల మీదుగా విజయవాడకు చేరుకుంటుందని అన్నారు. పిల్లల్లో మంచి నడవడికకు, జ్ఞాపక శక్తి పెంపుకు , మానసిక ఒత్తిడి జయించటానికి, సృజనాత్మకత మెరుగుకు సహజయోగ ధ్యానం ఉపకరిస్తుందన్నారు.సహజయోగ ధ్యాన సాధన వల్ల యువతకు స్థిర చిత్తం,నాయకత్వ లక్షణాలు మెరుగై. బాధ్యతయుతమైన వ్యక్తులుగా తయారవుతారన్నారు.సహజయోగ ధ్యానాన్ని ప్రతిరోజూ ఆచరించటం కుండలినీ జాగృతి అవ్వడంతో ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందొచ్చునని వివరించారు. సహజయోగ ట్రస్ట్ మహిళా విభాగం కోఆర్డినేటర్ సుగ్గుల సుధారాణి, ఎన్ఎస్‌పిటి దక్షిణాది రాష్ట్రాలు (ఆంధ్రా, తెలంగాణా, తమిళనాడు, కేరళ) కన్వీనర్ కె సుభాషిణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారు 150 దేశాల్లో సహజయోగాన్ని ప్రజలు ఆచరిస్తున్నారని వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివి రామ్మోహనరావు, చిట్టినేని వెంకట్రావు,ఎన్‌టిఆర్ జిల్లా కోఆర్డినేటర్ యర్రంశెట్టి గాంధీ, భీమవరం జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ మణి,కృష్ణాజిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఎస్ శంకర్, కోకన్వీనర్ డి జయశంకర్,విజయవాడ నగర కోఆర్డినేటర్ టి.రవీంద్రబాబు బృందంలో ఉన్నారు.సౌజన్య,రాజీ, లక్ష్మి, కల్పన,వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు.

## భవనాలు నిర్మించారు..కానీ వాటిని
# ఉపయోగించటం మరిచారు...!

**మరి కొన్ని చోట్ల తెరచుకోని హెల్త్ సెంటర్లు...కొన్నిచోట్ల పునాదులకే పరిమితమైన ఆర్బికెలు**

**మండలంలో చాలా చోట్ల భవనాలు పూర్తయిన తెరచుకోని పలు కేంద్రాలు**

**హొళగుంద ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** ప్రజలకు సేవలందించాలని గత ప్రభుత్వ హయాంలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భవనాలు నిర్మించారు. మండలంలోని పలు గ్రామ శివారులో నిర్మించిన రెండు భవనాలు పూర్తయి మూడేళ్లు కావస్తున్నా పాలకులు,అధికారులు మాత్రం వాటిని వినియోగంలోకి తీసుకురావటంలో మాత్రం విఫలమయ్యారని దీని వల్ల ప్రభుత్వ ధనం వృథా కావటమే కాకుండా నిర్వీర్యమయ్యిందని పలువురు పాలకుల, ప్రభుత్వ అధికారుల తీరుపై మండిపడుతున్నారు.అంతేకాకుండా ఉపయోగంలో లేని ఈ భవనాల చుట్టూ పలు గ్రామాలలో ట్రాక్టర్ పనిముట్లు, పశు వులకు నిలయంగా మారిందని వారు ఆవేదన చెందుతున్నారు.భవనాల అలనపాలన చూడకపోవడంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారిందని వారు వాపోతున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజలకు సేవలు అందేలా చూడాలని పలు గ్రామాల గ్రామస్తులు కోరుతున్నారు.అదే మరికొన్ని చోట్ల మండలంలోని కొన్ని గ్రామాల్లో అరకొరగా




పూర్తి చేసినా అత్యధికంగా పునాదులు,పిల్లర్లు కూడా దాటని పరిస్థితి నెలకొంది. కొన్నింటికి నిధులు మంజూరు చేయడంలో అప్పటి ప్రభుత్వం చేతులెత్తేయడంతో చివరి దశలో ఎక్కడ ఉన్న నిర్మాణ పనులు అక్కడే నిలిచిపోయాయి. నేటికీ కొన్ని కేంద్రాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా మూసిన తలుపులు మూసినట్లుగానే ఉంటున్నాయి.నిర్మాణ పనులు పూర్తికాని భవనాలు వదిలి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజలు,ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

**పూర్తయిన భవనాలను వినియోగంలోకి తెస్తాం**

**– పిఆర్ డిఈ.మనోహర్, మరియు,ఏఈ యమునప్ప**

పూర్తైన భవనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.మరికొన్ని చోట్ల సగం సగంగా పూర్తైన భవనాల పనులను పూర్తి చేసేలా ప్రభుత్వ ఆదేశాలతో చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చి నిధులు మంజూరు చేస్తే పునాదుల స్థాయి పెండింగ్లో ఉన్న భవనాలను కూడా పూర్తి చేస్తాం.

## మానవత సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో
# చలివేంద్రం ఏర్పాటు

**చింతలపూడి ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మానవతా కమిటీ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ పావని చేతుల మీదగా




చలివేంద్రం ప్రారంభించబడినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవతా సేవలు సమాజానికి ముఖ్య అవసరమని తెలియపరిచినారు.ఈ వేసవి కాలంలో ప్రజలకు చలివేంద్రం అనేది చాలా అవసరమని కొనియాడారు.ఈ అవకాశాన్ని చింతలపూడి నగర ప్రజలు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చే రోగులు మరియు రోడ్డు మీద నడిచే పాదచారులు సద్వినియోగం చేసుకోగలరని నగర పంచాయతీ కమిషనర్ పావని తెలియపరిచారు.ఈ కార్యక్రమానికి మానవతా సంస్థ చైర్మన్ ఆర్నేపల్లి అప్పారావు,జిల్లా సంయుక్త కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్ మానవతా కోశాధికారి జల్లిపల్లి విశ్వేశ్వర రావు, మానవతా సభ్యులు పి. కిషోర్, తాటి అప్పారావు,తూము విజయ్ కుమార్, కొత్తపూడి శేషగిరి, కిమిడి సురేంద్ర, నారం రాజా,మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ

**చింతలపూడి ఏప్రిల్ 04 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ముందు చూపుతో చింతలపూడి మండల ఇంటర్మీడియట్ విద్యార్థుల కు వేసవి



సెలవులలో వారి సమయం వృధా కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నకు ముందే కొత్త బుక్స్ ఆయా కాలేజిలకు పంపించి విద్యార్థులకు అందించాలి అనే ఆలోచన మేరకు చింతలపూడి శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ ద్వారా ఈరోజు క్యాంప్ ఆఫీస్ దగ్గర కాలేజీ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం
# మన అందరి బాధ్యత

**గుంతకల్లు ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** గర్భస్థ లింగ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృతస్థాయి సమీక్షా సమావేశం శ్రీనివాస్,ఆర్డీవో కార్యాలయం గుంతకల్లు వారి ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో



డాక్టర్ యుగంధర్, ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ సుజాత గైనకాలజిస్ట్,డాక్టర్ పవన్ కుమార్ రేడియాలజిస్ట్ ,డాక్టర్ రామాం జనేయులు పీడియాట్రిషన్ డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత బాయ్, పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్లు భూషణం ఏవో ఆర్డిఓ ఆఫీస్ స్వచ్ఛంద సంస్థ వారు రమేష్ రాధా హాజరయ్యారు.ముఖ్యంగా మన డివిజనల్ స్థాయి మండల స్థాయి మరియు గ్రామాల స్థాయి లో ఈ లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడం అయినది. అలాగే సెక్స్ రేషియో తక్కువగా ఉన్న మండలాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యాక్షన్ ప్లాన్ రెడీ చేసి అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి నోడల్ ఆఫీసర్లు బాధ్యత తీసుకొని ఆశా వర్కర్లు మరియు ఎ.ఎన్.ఎం లు అవగాహన కల్పించాలని తెలిపారు.విస్తృతంగా ప్రైవేట్ స్కాన్ సెంటర్ల పై నిఘా ఉంచాలని అలాగే తనిఖీలు చేపట్టాలని తెలియజేశారు. గర్భ నిరోధక మాత్రలు డ్రగ్ స్టోర్స్ షాపు నందు యాతెచ్ఛగా అమ్ముతున్నారు, వీటిపై ప్రత్యేక నిగా ఉంచాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, టౌన్ సంబంధించినటువంటి మున్సిపాలిటీ పరిది ఉన్నటువంటిఒక జడ్పీ హెచ్ ఎస్ స్కూల్సు కే.జీ.బీ.వీ స్కూల్స్ మరియు మోడల్ స్కూల్స్ విద్యార్థుల ఆడపిల్లలకు ఈ లింగ వివక్షత మీద మరియు ఈ బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించి ఈ లింగ వివక్షత వల్ల జరిగే అనర్ధాలు, ఏ విధంగా ఈ అసమానతలకు గురై తుందో వీటన్నిటిని వివరించడం తద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డిపార్ట్మెంట్స్ ద్వారా కూడా ప్రతి డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, ఐసీడీఎస్, ఎడ్యుకేషన్ మరియు గ్రామ వార్డ్ సచివాలయం యొక్క సహకారంతో ఈ లింగ వివక్షతను, బాల్య వివాహాలను ఆపటానికి అందరూ ప్రయత్నం చేసి ఈ సమాజంలో ఉన్నటువంటి ఈ సాంఘిక దురాచారాలను రూపుమాపాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా విభాగం నుంచి సత్యనారాయణ వేణుగోపాల్ ఆరోగ్య విద్య బోధకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న అధికారులు

**పూర్తి అద్వాన స్థితికి చేరిన ఏరూరు రహదారి ...ముఖ్యమంత్రి చెప్పే మాటలు ఏమైనట్లు**


**ప్రాజెక్టు పంచాయతీ రాజ్ అధికారులు ఉన్నట్ల లేనట్లా..**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** కొన్ని శాఖల అధికారుల పనితీరు తో కూటమి ప్రభుత్వానికి చెడ్డ



పేరు వస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏరూరు గ్రామస్తులు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి రోడ్లు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే మాటలు ఎందుకు పాటించడం లేదని వారు ప్రశ్నించారు. మండలంలోని ఏరూరు వెళ్లే రోడ్డు పూర్తి అద్వాన స్థితికి చేరి ప్రయాణికులు నరకయాతన పడుతున్నారని దీంతో గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి వరకు ఆటోలలో వెళ్ళలేక మధ్యలో దారిలోనే కాన్పులు అయినా సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారంలో ఏరూరు గ్రామానికి చెందిన వ్యక్తికి రాత్రి అనారోగ్యంతో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా రోడ్డు మార్గాన మరణించినట్లు వారు ఆవేదన





వ్యక్తం చేశారు. రోడ్డు లేక విద్యార్థులు బడులకు వెళ్లాలంటే బస్సులు రాక ఆటోలు రాక పిల్లలు బడులు మానుకునే పరిస్థితి తయారయింది అన్నారు. అయినను నిబంధనల ప్రకారం పాటించి రోడ్డు మరమ్మతులు లేక తారు రోడ్డు నిర్మాణాలు చేపట్టుటకు కృషి చేయాల్సిన ప్రాజెక్టు పంచాయితీ రాజు అధికారులు ఉన్నట్ల లేనట్లా అని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అభివృద్ధి కోసం అధికారంలోకి వచ్చిన పది మాసాలలో గ్రామాలకు సిసి రోడ్లు, త్రాగునీటి పరిష్కారానికి, మరియు గ్రామీణ రోడ్ల నిర్మాణానికి చేపట్టాలని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సమావేశాల్లోనూ అలాగే ఎమ్మెల్యేలు మంత్రుల సమావేశా ల్లోనూ ఆదేశాలిస్తున్న ఆదేశాలు ఎందుకు చిప్పగిరి మండలంలో అమలు కావడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రాజెక్టు పంచాయతీ



రాజ్ అధికారులు చర్యలు తీసుకొని ఏరూరు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఈ రోడ్డుపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కూడా కోరుతున్నారు

**తక్షణమే తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలి:**

**రామాంజిని, ఏరూరు గ్రామ నివాసి**

పూర్తి అద్వానా స్థితికి చేరి నరకయాతన పడుతున్నామని అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి లేకపోతే ఆందోళనలు చేస్తాం.రోడ్లు సరిగా లేనందువల్ల పిల్లలు బడులకు వెళ్లలేకపోతున్నారు.

**ఈరన్న ఏరూరు గ్రామ కూలి:–** ఏరూరు గ్రామ రోడ్డు నిర్మాణ పనులకు నివేదికలు పంపించాం, మంజూరైన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం.మీనాక్షి నాయుడు, టిడిపి జిల్లా జడ్పీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు, ఏరూరు గ్రామం.

# తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



**జగ్గయ్యపేట ఏప్రిల్ 04 సూర్య న్యూస్** ఈ నెల12వ తేదీ నుండి జగ్గయ్యపేట మండలం తిరుమల గిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. దీనికి సంబంధించిన ఆహ్వాన శుభ పత్రికను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ ప్రసాద్, ఆలయ చైర్మన్ కోమరగిరి భరద్వాజ్, ఆలయ ప్రధాన అర్చకులు తిరు నగరి రామకృష్ణమాచార్యులు,వేద పండితులు అవధాని, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, గుమ్మా వెంకటేష్, బొల్నేడి అప్పారావు, గుడారు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ డే నిర్వహించడం చాలా గొప్ప విషయం

**- ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి**

**ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**నంద్యాల ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని పద్మావతి నగర్ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ముఖ్య అత్యధిక పా. శుక్రవారం స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి హాజరైన తులసి రెడ్డిని పాఠశాల ప్రిన్సిపాల్ అంజనీ దేవి, కో ఆర్డినేటర్ దివ్వ తేజ, భారతీ, చంద్ర మౌళిశ్వర రెడ్డి,ప్రశాంత్, జాకీర్ పాఠశాల ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను తులసి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ... స్కూల్ స్థాయిలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. 5వ తరగతి నుంచి 6వ తరగతి ప్రమోట్ అవుతున్న చిన్నారులను తులసి రెడ్డి బెస్ట్ విషెస్ చెప్పారు. చిన్నారులకు మన రామాయణ, మహాభారతాలు, సంస్కృతి సంప్రదాయాలు వివరించాలని తులసి రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. నేటి బాలలే రేపటి పౌరులన్న విషయాన్ని గుర్తించి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు ఉపాలధ్యాయుల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలన్నారు. తాను కూడా తన ఉపాధ్యాయులు మంచి విద్యాబుద్ధులు నేర్పించడంతో తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని తులసి రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు చిన్నారులకు ఉన్నత, ఉత్తమమైన లక్ష్యాలు ఉండే విధంగా వారిని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని తులసిరెడ్డి పేర్కొన్నారు. చిన్నారులు ఎక్కువ సమయం తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల వద్దే ఎక్కువ సమయం ఉంటారని.. అందువల్ల చిన్నారులు తమ టీచర్స్ చెప్పిన విషయాలనే ఎక్కువ వింటారని ఆయన చెప్పారు. విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్స్ స్కిల్స్ నేర్పించాలని తులసి రెడ్డి సూచించారు. కార్యక్రమంలో భాగంగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్యర్యంలో తులసి రెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రాడ్యూషన్ డే కార్యక్రమంలో భాగంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




# శ్రీశైలం ఘాట్ రోడ్డు లో కారు దగ్ధం



**శ్రీశైలం ఏప్రిల్ 04 సూర్య న్యూస్** శ్రీశైలం ఘాట్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం ఓ కారు పూర్తిగా దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గుంటూరుకు చెందిన కొందరు ప్రయాణికులు ఇనోవా కారులో శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై బయలుదేరారు. శ్రీశైలానికి 12 కిలోమీటర్లు దూరంలో ప్రకాశం జిల్లా పరిధిలోని చిన్నారుట్ల సమీపంలో కారు ఇంజన్ భాగంలోని బ్యాటరీ లో షార్ట్ సర్క్యూట్తో పొగలు చేలరేగాయి. అప్రమత్తమైన ప్రయాణికులు కారు నుంచి బయటకు వచ్చారు. మంటలు విపరీతంగా చెలరేగి కారు అగ్నికి ఆహుతి అయ్యింది.

# వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా సీపీఎం కరపత్రాల పంపిణీ

**జగ్గయ్యపేట ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** వక్ఫ సవరణలకు వ్యతిరేకంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట పట్టణంలోని మస్జీద్ ల వద్ద సిపిఎం శుక్రవారం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు వివి రాంప్రసాద్, రావెళ్ళ శేషు, బూసమ్మ, షేక్ మేరా సాహెబ్ తదితరులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రజలు లౌకిక విలువలకు, మైనారిటీ ప్రజానీకానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తన హిందూత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నదని అన్నారు.టిడిపి, జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయి. సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయన్నారు ఇది కేవలం ముస్లింలే కాదు మొత్తం లౌకిక శక్తులు సమైక్యంగా ముందడుగు వేయాలని నాగమణి కోరారు.




# ఇసుక భోజ్యం... దళారుల రాజ్యం..!



- ఇసుక సొసైటీ ర్యాంపుల్లో రాజకీయాలు..!
- గిరిజన సొసైటీలలో ఇసుక చిచ్చు
- రచ్చకెక్కుతున్న సొసైటీ సభ్యుల విభేదాలు
- గిరిజన ఇసుక సొసైటీలపై బడా బాబుల కన్ను
- రేజింగ్ కాంట్రాక్టర్ల తీరుతోనే విభేదాలా..?
- అందినకాడికి దోచుకోవడమే లక్ష్యంగా యత్నాలు
- క్వారీల కోసం కాంట్రాక్టర్ల హెూరాహెూరీ..!
- అధికారుల దగ్గరకు పరుగులు పెడుతున్న గిరిజనులు
- మీరే తేల్చుకోవాలంటున్న అధికారులు..!

**మణుగూరు ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మణుగూరు మండలంలోని గిరిజన సొసైటీ ఇసుక ర్యాంపుల్లో దళారుల రాజ్యం నడుస్తుంది. గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించుకునేందుకు ఎవరికి వారు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు సొసైటీ కమిటీ సభ్యుల్లో కాంట్రాక్టర్ల జోక్యం ఎక్కువగా ఉందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. సహజ వనరులకు ప్రసిద్ధిగాంచిన పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో గిరిజన ప్రజలకు ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం అనేక రకాలుగా పలు పథకాలను అమలు చేస్తుంది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని రూపొందించి గిరిజనులు స్వశక్తిగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గంలోని గోదావరి తీర ప్రాంతంలో ఇసుక ర్యాంపులను నిబంధనలతో అనుమతులు మంజూరు చేశారు. దీంతో గిరిజనుల పేరుతో ఉన్న సొసైటీ ర్యాంపులను హస్త గతం చేసుకునేందుకు కొందరు బినామీ కాంట్రాక్టర్లు తమ తమ ప్రయత్నాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రధాన పట్టణాలకు చెందిన బడా బాబులు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, భద్రాచలం పక్క రాష్ట్రమైన ఆంధ్ర నుండి బినామీ గుత్తేదారులుగా గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించుకునేందుకు ఎవరికి వారు పన్నాగాలు పన్నుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో కొనసాగుతున్న ఇసుక ర్యాంపుల అక్రమాలపై సూర్య వెలుగు అందిస్తున్న ప్రత్యేక కథనం. మణుగూరు మండలంలోని గిరిజన సొసైటీ ర్యాంపుల్లో ఇసుక భోజ్యం..దళారుల రాజ్యం నడుస్తుంది. గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించుకునేందుకు ఎవరికి వారు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు సొసైటీ కమిటీ సభ్యుల్లో కాంట్రాక్టర్ల జోక్యం ఎక్కువగా ఉందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. సహజ వనరులకు ప్రసిద్ధి గాంచిన పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో గిరిజన ప్రజలకు ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం అనేక రకాలుగా పలు పథకాలను అమలు చేస్తుంది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని రూపొందించి గిరిజనులు స్వశక్తిగా ఎదిగేందుకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గంలోని గోదావరి తీర ప్రాంతంలో ఇసుక ర్యాంపులను నిబంధనలతో అనుమతులు మంజూరు చేశారు. దీంతో గిరిజనుల పేరుతో ఉన్న సొసైటీ ర్యాంపులను హస్త గతం చేసుకునేందుకు కొందరు బినామీ కాంట్రాక్టర్లు తమ తమ ప్రయత్నాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రధాన పట్టణాలకు చెందిన బడా బాబులు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, భద్రాచలం పక్క రాష్ట్రమైన ఆంధ్ర నుండి బినామీ గుత్తేదారులుగా గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించు కునేందుకు ఎవరికి వారు పన్నాగాలు పన్నుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.






**సొసైటీ ర్యాంపులు బినామీలకు అక్షయపాత్ర:-** నియోజకవర్గంలోని ఇసుక క్వారీలు దక్కిన కాంట్రాక్టర్లకు అక్షయపాత్ర దొరికినట్లే.. గతంలో కూడా పలు ర్యాంపుల్లో చక్రం తిప్పిన రేజింగ్ కాంట్రాక్టర్లు మరోసారి పలు ర్యాంపులను దక్కించుకునేందుకు గిరిజన సొసైటీ కమిటీ సభ్యులను మంచిగా చేసుకొని వారి ఆర్థిక అవసరాలను గుర్తించి నోట్ల కట్టలతో కట్టడి చేస్తూ.. మీ గ్రామానికి రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అంతేకాకుండా మీ ఊరు గ్రామ దేవతల గుడికి మొదలు జాతర వరకు అన్ని మేమే చూసుకుంటామంటూ అమాయక గిరిజన సొసైటీ సభ్యులకు వల విసిరుతున్నారు. ఇసుక క్వారీ నిర్వహించబోయే బినామీ రేజింగ్ కాంట్రాక్టర్లతో పాటు కొందరు స్థానిక రాజకీయ నేతలు కూడా చక్రం తిప్పుతూ గ్రామస్తులను, సొసైటీ సభ్యులను ప్రసన్నం చేసుకొని గ్రామసభ ఆమోదం కోసం మెజారిటీ సభ్యులను తమ వైపు తిప్పుకునేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**గిరిజన సొసైటీ రాంపుల్లో ఇసుక చిచ్చు:-** గత ప్రభుత్వం హాయంలో మణుగూరు మండలంలోని చినరాయిగూడెం, సాంబయిగూడెం, దమ్మకపేట, అన్నారం, అనంతారం, రామానుజవరం, విజయనగరం, పద్మగూడెం-1, 2, పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి, వీరాపురం-1,2 జానంపేట, భీమవరం ప్రాంతాల్లో వివిధ గిరిజన సొసైటీ పేర్లతో ప్రశాంతంగా నడిచిన సొసైటీ ర్యాంపుల వ్యవహారాలు నేడు ప్రజా ప్రభుత్వం రూపొందించిన నూతన ఇసుక పాలసీతో సొసైటీ సభ్యుల మధ్య విభేదాలు రోజురోజుకు తారాస్థాయికి చేరుతున్నాయి. అసలైన సొసైటీ మాదే.. కాదు మాదే.. అంటూ సొసైటీ సభ్యులు రచ్చకెక్కుతున్నారు. సదరు సొసైటీ సభ్యులపై కన్నేసిన బినామీ కాంట్రాక్టర్లు తమకు కోట్ల రాబడి కోసం ఒక్కసారి అనుమతులు వస్తే చాలు అడ్డు అదుపు లేకుండా అందిన కాడికి దోచుకోవచ్చు అన్న చందంగా సొసైటీ సభ్యుల మధ్య ఇసుక చిచ్చు పెడుతున్నారు. క్వారీలను ఎలాగైనా దక్కించుకోవాలనే లక్ష్యంతో హైదరాబాద్ లోని సీఎంఓ, ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయంల్లో పెద్ద ఎత్తున పైరవీలను కొనసాగిస్తున్నారు. ఓవైపు అమాయక గిరిజన సొసైటీ సభ్యులను ఈ తతంగంలో పావులుగా వాడుకుంటూ వారితోనే మరో సొసైటీ పై వరుస ప్రెస్ మీట్లతో పాటు, ఉన్నత స్థాయి అధికారులకు కూడా ఫిర్యాదులు చేయించి రోడ్డున పడేస్తున్నారు. ఈ విధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు గిరిజన సొసైటీలపై పెత్తనం చేలాయింస్తున్నారంటే క్వారీలకు ఏ స్థాయి పోటీ ఉందో ఊహించుకోవచ్చు.

**ఉమ్మడి జిల్లా మంత్రి అనుచరుల జోక్యం:-** గత కొన్ని సంవత్సరాలుగా ఇసుక ర్యాంపుల వ్యవహారంలో కోట్లకు పడగలెత్తిన ఓ రేజింగ్ కాంట్రాక్టర్ తో పాటు అధికారపార్టీకి చెందిన ఓ మంత్రి గారి బంధువు కూడా సొసైటీ ర్యాంపులు దక్కించుకునేందుకు ఆర్థిక అంగబలాలను ప్రయోగించడంతోపాటు స్థానిక సొసైటీ సభ్యులను తమ వైపు తిప్పుకోవడంలో సామ, దాన, దండోపాయాలను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధికి అత్యంత సన్నిహితుడు అన్నట్లు ఓ చోటామోటా నాయకుడు కూడా ఏకంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధి అండతో పోటీ పడటం విశేషం. అంతేకాకుండా గత ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటును ఆశించిన ఓ మహిళ నేత, నిత్యం ప్రజల పక్షాన గొంతు వినిపించే వామపక్ష నేత కూడా ఎక్కువ ఇసుక క్వారీలను దక్కించుకునేందుకు శతవిధాలుగా తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి కేటాయించిన ర్యాంపుల్లో బినామీ కాంట్రాక్టర్ల పాత్రకు అడ్డుకట్ట వేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలు, పలు రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# అన్నదానం చేయడం మహా పుణ్యకారం



**ధర్మవరం ఏప్రిల్ 04 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం చెందిన రజిని ట్రస్టు %ఆ% రక్త బంధం ట్రస్టు వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం, ప్రతి గురువారం అభాగ్యులకు. నిరాశయులకు అన్నదానం చేయాలని సంకల్పంతో ధర్మవరం రైల్వే స్టేషన్ దగ్గర దాదాపు 50 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది సంస్థఅధ్యక్షులు కన్నా వెంకటేష్, మాట్లాడుతూ ఆకలిని తీర్చడం గొప్ప మనసున్న సహాయం ఇలాంటి ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ట్రస్టు సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలు చేసి తోటి వారికి సహాయం చేయగలరని కోరారు మేము చేసే కార్యక్రమాల్లో మీరు కూడా భాగస్వామిలు అవుతారని తెలియజేస్తూ అన్నదానం రక్తదానం చేయాలని అనుకున్న వాళు ఫోన్ నెంబర్ 9731135903, 9391553146, సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, కన్నా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా అమ్ముతున్న భార్యభర్తలు

**భార్య అరెస్టు-భర్త పరార్**



**చౌడేపల్లి ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మండలంలోని దుర్గ సముద్రం గ్రామ పంచాయతీ, కేతనపల్లి లో నాగజ్యోతి, శివకుమార్ అను భార్య భర్తలు ఇద్దరు గ్రామంలో తమ ఇంటిముందు నాటుసారా అమ్ముతుండగా,యస్పై తన సిబ్బంది తో కలిపి దాడిచేయగా శివకుమార్ అక్కడి నుండి తప్పించుకున్నారు. నాగజ్యోతి ని పోలీసులు అరెస్టుచేసి ఆమె వద్దనుండి ఐదులీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసునమోదు చేయడం జరిగిందని యస్పై నాగేశ్వరావు తెలిపారు. అంతేకాకుండా శివకుమార్ పై గతంలో కూడా సారా కేసులు ఉన్నాయని తెలియజేశారు.

# ప్రత్యేక పూజలందుకున్న వైష్ణవి దేవి



**చౌడేపల్లి ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మండలం లోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు.అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# బోయకొండలో... రాహుకాల అభిషేకం

**అన్నదానానికి విశేష స్పందన**

**చౌడేపల్లి ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేద మంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి,విశిష్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉప కమీషనర్ జే.ఏకాంబరం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సుల కోసం వచ్చే భక్తులకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది.ప్రతివారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవనంలో సంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళుకు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల శ్రమానుభవ శిబిరం

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గం,పెనుగంచిప్రోలు మండలంలోని కొనకంచి గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు( బీఎస్సీ



చివరి సంవత్సరం ఎన్ ఎస్ ఎస్ విభాగం)వారం రోజులపాటు జరిగే శ్రమానుభవ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు.,ఈ కార్యక్రమంలో బాపట్ల ఎన్ఎస్-ఎస్ కార్యక్రమ అధికారి డా కె విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క7 రోజుల కార్యసరళి గురించి రైతులకు వివరించారు. తదుపరి కెవికె ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ అచ్యుత రాజు మాట్లాడుతూ విద్యార్థులు దేశం మరయు సమాజం పట్ల అవగాహన పెంచుకోవలన్నారు.పెనుగంచిప్రోలు మండలం వ్యవసాయ అధికారి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు వివరించారు తరువాత రోడ్లు మరియు గ్రామ ప్రాంగణాలను శుభ్రపరచడం ద్వారా విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. గ్రామాధికారి (కొణకంచి)చిన్నం భాస్కర్ రావు,కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించారు.

### విజిబుల్ పోలీసింగ్ పెంచడం..

## రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు.విజిబుల్







పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు.ద్విచక్రం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తున్నారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గత నెల (మార్చి) లో డ్రంకన్ డ్రైవ్ కేసులు702 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,753నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ.1,000/- జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతోంది.గ్రామాలను సందర్శించి సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ ,కెవైసి మరియు ఓటిపి మోసాలు,పెట్టుబడి మోసాలు ,కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు లింకప్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని,తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు.సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ పోర్టల్ cybercrime.gov.in లో నమోదు చేయాలని తెలియజేస్తున్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

### జాతీయ అంధత్వ నివారణ

## వారోత్సవాలు

**తాడిపత్రి డివిజన్ ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి మధుసూదన రాజు**

**తాడిపత్రి ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామం, ఇగుడూరు గ్రామాల్లో ఈ నెల 1 నుండి 7 వరకు జరుగుతున్న అంధత్వ నివారణ అవగాహన



వారోత్సవాలను తాడిపత్రి డివిజన్ ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి మధుసూదన రాజు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. గ్లకోమా, శుక్లాల నుండి దృష్టి లోపాల నుండి మన కన్నుల దృష్టిని కాపాడటం కోసం ప్రభుత్వ అందిస్తున్న సహాయ సహకారాలు పథకాలను గురించి వివరించారు. శుక్లాలున్న వృద్ధులకు దృష్టి పెంచటం కోసం, అనంతపురంలో శారదానగర్ లో ఉచిత కంటి ఆపరేషన్లు ప్రతి నెలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత కంటి అద్దాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మండలంలోని గంగా దేవి పల్లి మండల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ డీ.రంగయ్య, ఉపాధ్యాయిని యశోద, ఇగుడూరు ప్రాథమికోన్నత పాఠశాల హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు పీ.లావణ్య లత, యం.నాగ హేమలత, వై.గోపినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


### బయ్యారం మండలంలో

## ఉరుములతో కూడిన భారీ వర్షం

**మండలంలో 112 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు**

**నీటిలో మునిగిపోయిన మక్కలు ధాన్యం**

**మహబూబాబాద్ ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** మండలంలో గురువారం రాత్రి ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది.112 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.



దీనితో మండలంలో మక్కలు వేసిన రైతుల మొక్కజొన్న తడిసి పోయినాయి. మండలంలో వెంకట్రాంపురం పంచాయితీ లో నూర్పిడి చేసిన మక్కలు ధాన్యం కల్లాలలో పల్లపు ప్రాంతాలలో అరబోయడంతో సుమారుగా 300 క్వింటాలు నీటిలో మునిగి తడిచి ముద్దయినాయి. దీనితో స్తానిక రైతులు తీవ్ర ఆవేధన వ్యక్తం చేశారు.అదేవిధంగా పప్పు ధాన్యాలు సాగు చేసిన రైతులు మినుము, పెసర,బొబ్బెర నూర్పుడికి సిద్ధంగా ఉన్న పంట, అకాల వర్షంతో తీవ్ర నష్టం చోటుచేసుకుంది .మండలంలో జొన్న పంట వేసిన రైతులు పంట పొలం మడుల్లో నీరు నిండి ఉండటంతో పంట నీటిలో మునిగి ఉన్నాయి.మిర్చి వేసిన రైతులు కూలీలతో పంటను సేకరించి కల్లాలలో ఎండ బెట్టడం తో వర్షానికి తడిచి పోయాయి.మండలంలో పలువు రైతులు వివిధ రకాల పంట సాగు చేసిన వారు. నష్టపోయినట్లు సమాచారం.

# అన్నదాతకు తీరని నష్టాలు కష్టాలు

**మహానంది ఏప్రిల్ 04 సూర్య న్యూస్** అన్నదాతకు తీరని నష్టలు కష్టాలు వెన్నంటుతూనే ఉన్నాయి.ఆరుగాలం శ్రమించి కష్టానికి



నష్టానికి చెమటోడ్చి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పండిన పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ పాలకులకు మాత్రం రైతుల కష్టనష్టాలు కనపడవా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధులు వేదికలపై మాత్రమే రైతులకు అండగా ఉంటామని, ప్రభుత్వపరంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీలు గుప్పిస్తూనే ఉంటారు. మహానంది, బండి ఆత్మకూరు మండలాల్లో ఖరీఫ్ సీజన్లో వరి అరటి మరియు మొక్కజొన్న రైతులకు తుఫాను మరియు పెనుగాలుల వల్ల తీవ్రంగా నష్టపోయారు. కానీ నేటికీ కూడా రైతులకు ఆర్థిక సహాయం సహాయం అందలేదు. కారణం పెనుగాలులు విచాయి గాని అత్యధిక వర్షపాతం నమోదు



కాలేదని ఈ కారణం చేతనే రైతులకు అందాల్సిన సహాయం అందలేదని తెలుస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్లో కూడా వరి ,అరటి, ఆరబోసిన పసుపు ఇతర పంటలు అకాల వర్షాలు, పెనుగాలుల వల్ల దెబ్బతిన్నాయి. ఒక ఏడాదిలో రెండుసార్లు రైతులు తీవ్రంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన ప్రజాప్రతినిధుల్లో కానీ, ఉన్నత స్థాయి అధికారుల్లో కానీ చలనం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇంకా ఎంత నష్టం జరిగితే రైతుల వైపు కన్నెత్తి చూస్తారు అనేది ప్రశ్నార్థకంగా మారినట్లు తెలుస్తుంది. ఇంతకు అధికారిక లెక్క ప్రకారం ఎన్ని కిలోమీటర్ల వేగంతో గాలులు వియ్యాలి, ఎంత వర్షపాతం నమోదు అయితే రైతుల కష్టాలు, నష్టాలు గట్టెక్కుతాయి అనేది చర్చనీయాంశంగా మారింది. కళ్ళేదుట పంటలు దెబ్బతిని



రైతులు లబోదిబోమని మొత్తుకుంటుంటే, సరైన వర్షపాతం నమోదు కాలేదు అందుకే ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులకు సంబంధించి సమాచారం క్రింది స్థాయి అధికారులు సేకరించి నివేదికలు పంపిన పక్కన పడేసినట్లు సమాచారం. ప్రస్తుతం రబీ సీజన్లో కూడా నష్టపోయిన రైతులకు సంబంధించి క్రింది స్థాయి సిబ్బంది అధికారులు వివరాలు సేకరించి పంపిన కూడా పాత పద్ధతిలోనే అవలంబిస్తారా లేక వాస్తవ పరిస్థితులు గమనించి రైతులకు న్యాయం చేస్తారా అనేది పాలకులు, ఉన్నత స్థాయి అధికారులు చిత్తశుద్ధి, వారి నిర్ణయ ల పై రైతుల గుండె చప్పుళ్ళ ఆధారపడి ఉంటాయి అనేది ఆధారపడి ఉంటుంది.

### ప్రజల ఆరోగ్యరక్షణకు కాటూరి వైద్యకళాశాల చేస్తున్న

## కృషి వెలకట్టలేనిది

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**ఏపీ స్టేట్ బ్యూరో /చిలకలూరిపేట ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** ప్రజల ఆరోగ్యరక్షణ కోసం కాటూరి వైద్య కళాశాల పనిచేస్తోందని, వైద్యసిబ్బంది నేరుగా మొబైల్ ల్యాబ్ ద్వారా తమ



ఇళ్లవద్దకు వచ్చి అందిస్తున్న వైద్యసేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూ రిపేట మండలం గోపాలవారిపాలెం గ్రామంలో కాటూరి వైద్య కళాశాలవారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి సహాయసహకారంతో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపుని మాజీమంత్రి ప్రత్తిపాటి శుక్రవారం ప్రారంభించారు. తమ అనారోగ్య సమస్యలకోసం, ఎక్కడికో వెళ్లి ఇబ్బందులు పడే అవసరం లేకుండా, గ్రామాల్లో ఇళ్లవద్దనే లభించే వైద్యసేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. గోపాలవారిపాలెం గ్రామస్తుల కోరినంతనే కాటూరి వైద్య కళాశాల వారితో మాట్లాడి గ్రామంలోనే వైద్యశిబిరం ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. కాటూరి వైద్య కళాశాల వారు ఏర్పాటుచేసిన మొబైల్ ల్యాబ్ లో అన్నిరకాల అనారోగ్యసమస్యల కారణాలను వైద్యసిబ్బంది వెంటనే గుర్తించి, అవసరమైన చికిత్సలు చేయడంతో పాటు, మందులు కూడా ఉచితంగానే అందిస్తారని పుల్లారావు చెప్పారు. గుండె, కిడ్నీ, లివర్ సంబంధిత సమస్యల్ని కూడా వైద్యసిబ్బంది వెంటనే గుర్తిస్తారని, ఇంత మంచి అవకాశాన్ని ప్రజలు వెంటనే అందిపుచ్చుకోవాలన్నారు. వైద్యశిబిరం ప్రారంభించిన ప్రత్తిపాటి, స్థానికులతో మాట్లాడి కాటూరి వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలు, వారి పనితీరుపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, నెల్లూరి సదా శివరావు, కామినేని సాయిబాబు, సాగర్ బాబు, చిన్నం రవి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడి గాయాలు

**ఏలూరు ఏప్రిల్ 04 సూర్య న్యూస్** మన సరిహద్దు రాష్ట్రమైన తెలంగాణ లోని దిద్దుపూడి గ్రామానికి చెందిన కూలీలు చింతలపూడి మండలం వెలగలపల్లి లో కె. ఎం. ఆర్. మొక్కజొన్న



ఫ్యాక్టరీలో రాత్రివేళ పనికి వెళ్లి ట్రక్ ఆటోలో తిరిగి వస్తుండగా ఆటో పంచర్ కావడంతో ఆంథోనీ నగర్ వద్ద అదుపుతప్పి బోల్తా పడటంతో 10మంది మహిళా కూలీలకి గాయాలైనాయి.చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు వెంటనే ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు అప్రమత్తమై వైద్యం అందించిన పిమ్మట కనపర్తి లక్ష్మి(35) అనే మహిళ కు మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించడం జరిగింది.మిగతా క్షతగాత్రులంతా క్షేమంగానే వున్నారని హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు దేవా, భారతి తెలిపారు.

### ప్రజల అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలుకు ఇబ్బంది లేకుండా

## సచివాలయ సిబ్బందిని వినియోగించండి

**: మాజీ మంత్రి ప్రత్తిపాటి**

**ఏపీ స్టేట్ బ్యూరో / చిలకలూరిపేట ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ప్రజల అవసరాలు, ప్రభుత్వ పథకాలు, కార్యకలాపాల నిర్వహణకు తగినట్టుగా



వినియోగించుకోవాలని, వారి సేవలు ఎక్కడ అవసరమో గుర్తించి, సిబ్బంది విలీన, బదిలీ ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా చేపట్టాలని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తి పాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ తో మాజీమంత్రి ప్రత్తిపాటి తన నివాసంలో సచివాలయాల విలీనం, సిబ్బంది బదిలీ, వారి పనితీరుపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పథకాల అమల్లో ఎంపీడీవోలు బాధ్యతతో పనిచేయాలని, సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమల్లో ఎలాంటి తప్పులు జరగడానికి వీల్లేదని, ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు ఉండాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన ఉండాలని, అభివృద్ధిపనుల్లో వేగం పెంచాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను కేవలం కొన్ని కార్యక్రమాలకే మొక్కుబడిగా వినియోగించిదని, కూటమిప్రభుత్వం ప్రజలు మెచ్చేలా, వారికి అందుబాటులో ఉండేలా సచివాలయ సిబ్బందితో పనిచేయిస్తోందన్నారు. జనాభా ప్రాతిపదిక న సిబ్బంది వినియోగం ఉండాలని, సచివాలయాల విలీనం, సిబ్బంది బదిలీ ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారమే జరగాలని, చిన్నతప్పుకి కూడా స్థానం లేకుండా పారదర్శకంగా చేయాలని ప్రత్తిపాటి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. సమావేశంలో నియోజకవర్గంలోని పట్టణ, మూడు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, ఎంపీడీవో లు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వక్స్ సవరణ బిల్లు కు వేతరేకంగా ర్యాలీ

**హిందూపురం ఏప్రిల్ 04సూర్య న్యూస్**




పార్లమెంట్ లో వక్ఫ్ సవరణ బిల్లు కు ఆమోదం తెలిపిన సందర్భంగా ఆ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకూ శాంతియుత నిరసన భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరండిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, మరియు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రాజ్యాంగానికి వ్యతిరేకంగా చట్టసభలో అమలు చేసిన వాక్క్ బిల్లుకు నిరసనగా...

# ముస్లిం మైనారిటీల అధ్వర్యంలో నిరసన

**గుంతకల్లు ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** పట్టణం లో పాత బస్టాండు వద్ద ఉన్న నూరాని మజీద్ నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలి నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించటం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ..దేశంలో బీజేపీ రాష్ట్రంలో ఎన్డీఏ మహా కూటమి ఏర్పడినప్పటి నుండి ముస్లిం మైనారిటీల పైన దాడులు,ముస్లిం మైనారిటీల హక్కులను కాల రాయటం కులాల,మతాలు మధ్య చిచ్చు పెట్టడం పనిగా పేట్టుకున్నారు. ఈ దేశంలో ఉన్న 20 కోట్లుకు పైగ ఉన్న ముస్లింలు వాక్క్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. అయినప్పటికీ మైనారిటీల మనోభావాలను దెబ్బ తిసే విధంగా వాక్క్ బిల్లు అమలు చేయడం సిగ్గు చేటు.వాక్క్ సవరణ బిల్లు ద్వారా ముస్లింలకు మోలు జరుగుతుంది అంటు ఉదర మాటలు చోప్పే బీజేపీ నాయకులు ఈ దేశంలో ఉన్న ముస్లింల సంబంధించిన వాక్క్ బోర్డులో హక్కులలో వేరే మాతల వారి ప్రమేయం ఏంటి అంటు ప్రశ్నించారు. వాక్క్ సవరణ బిల్లు వల్ల ముస్లింలకు సంబంధించిన దర్గా,మజీద్,ఖబారస్తాన్ ఆస్తులను కబ్జా చేసి అంబానీ, అధాని వంటి బడ కర్పోరేట్ కంపెనీలకు బడ బావులకు కట్టబేట్టం దిని పరివర్తనం అని చెప్పరు. దేశం కోసం కాకుండా ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింల వ్యతిరేకంగా పనిచేస్తుంది అన్నారు.నరేంద్ర మోడీ,అమిత్ షాలకు ఈ దేశంలో ఉన్న ముస్లింలు చిన్న చితకా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కూడ ఏందుకు మీకు ఇంత కడుపు




మంట అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రంజాన్ పండుగ ఇఫ్తియార్ లో పాల్గొని ముస్లింలకు అండగ ఉంటాము వాక్క్ బిల్లును అడ్డుకుంటాము అని చెప్పి నేడు బిల్లుకు మద్దతులో ప్రధాన పత్రపోషించారు అన్నారు. జనసేన అధినేత డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అయితే నేరుగా బిల్లుకు మద్దతు తెలపడం చేస్తుంటే బీజేపీ, టీడీపీ,జనసేన పార్టీలు పూర్తిగా ముస్లిం వ్యతిరేకులు అని స్పష్టంగా అర్థం అయింది అన్నారు.ముస్లింల ఓట్లుతో గేలిచి వాక్క్ బిల్లుకు మద్దతు ఇచ్చిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నితీష్ కుమార్ లాంటి ముస్లిం ద్రోహులను ఈ దేశంలో ఉన్న 20 కోట్ల మంది ముస్లింలు క్షమించారు అని చెప్పారు. ఇప్పటికైన ముస్లింలకు జరుగుతున్న ద్రోహాన్ని తేలుసుకోని రాష్ట్రంలో ఉన్న




ముస్లింలు మైనారిటీ సోదరులు టీడీపీ, జనసేన పార్టిలకు రాజీనామా చేయాలని పిలుపునిచ్చారు.వాక్క్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పేద్ద ఏత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వానికి ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిల్లుకు మద్దతు ఇచ్చిన వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు మౌల, ఎం.ఎం రేహమన్, ఎం.డి.ఆర్.ఖాలిల్,దాదా ,అబ్దుల్ భాసిద్, సాద్దం, రఫి,నూర్, దౌలా,ఫ్లైయిన్ మాబు,నూర్ నీజామి,చంద్,సాదిక్ తదితర ముస్లిం మైనారిటీ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# వలసలను నివారించి, ఉపాధిని కల్పించండి

**- ఎంపీడీవో విజయ లలిత**

**హొలగుంద ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** మండలంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు పనులను



కేటాయించి ఉపాధిని కల్పించాలని వలసలను ఆపాలని ఎంపీడీవో విజయ లలిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో ఎన్ఆర్ఈజీఎస్ నందు బదిలీపై వచ్చిన కొత్త ఏపీఓలను మరియు టీఏలు , ఉపాధి సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకము ద్వారా గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపాధిని కల్పించాలని, గ్రామీణ ప్రాంతాలలో వలసల నివారణకు చర్యలు చేపట్టి, కూలీలు తిరిగి పనులలో చేరేలా వారిని అవగాహన కల్పించి ఉపాధి పనులను చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం ఉపాధి హామీ పథకము ద్వారా చేపట్టిన పనులు ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బందిదేనని అన్నారు. అంతేకాకుండా కూలీల హాజరు శాతాన్ని పెంచి, మ్యాండస్ లను కూడా పెంచాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదేనని అన్నారు. ఏపీఓ టీఏ లు తప్పక పని జరిగిన ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేసవిలో వారికి పని ప్రదేశాల వద్ద టెంట్లు, చల్లని మజ్జిగ, చలివేంద్రాలను ఏర్పాటు చేసి, వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు సైతం పాటించేలా కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో,టీఏలు,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యం.. అధ్యక్షుడు జయసింహ

**ధర్మవరం ఏప్రిల్ 04 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణ పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యము అని అధ్యక్షుడు జయసింహ,



కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పుట్లూరు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈనెల 13వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి నారాయణప్ప, జ్ఞాపకార్థం సతీమణి దాసరి బసమ్మ, కోడలు దాసరి లక్ష్మీదేవి, కుమారుడు దాసరి రామచంద్ర దాతృత్వంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ – శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునని తెలిపారు. ఉచిత వైద్య శిబిషలతోపాటు ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా, ఉచిత వశతి, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదైనా రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు. బిపి ,షుగర్ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో గల కంటి సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి, సత్రశాల ప్రసన్నకుమార్, కొండయ్య, దాత దాసరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు టీపీఓ ప్రవీణ్ కుమార్ సొంతం..!

**అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న జోన్5 టిపిఓ..?**

**విశాఖపట్నం/కంచరపాలెం ఏప్రిల్ 04 సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్5,57వార్డు, దుర్గా నగర్, సచివాలయం సంఖ్య సంఖ్య 301 ప్లానింగ్ సెక్రటరీ సత్తిబాబు క్లస్టర్లో రైల్వే ట్రాక్



వద్ద అక్రమ నిర్మాణం చోటుచేసుకుంది ఈ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవు రైల్వే నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేదు ఈ నిర్మాణానికి జీవీఎంసీ టీపిఓ సహకారం అందించారని తద్వారా నిర్మాణాన్ని బిల్డర్ పూర్తి చేశారని స్థానికులు అంటున్నారు ఇప్పటికే జోన్5లో అనేక అక్రమ నిర్మాణాలు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయి జోన్5 లో ఏసీపి శాస్త్రి టీపిఓ ప్రవీణ్ కుమార్ వచ్చిన తర్వాత అనేకమైన అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి వీటి వెనక కోట్ల రూపాయలు ప్రభుత్వ సంపద గండి పడుతున్న వీరి స్వప్రయోజనాల కొరకు మాత్రమే అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తూ వీరి సొంత ఖజానా నింపుకుంటున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ ఇన్చార్జిగా ఉన్న విశాఖ జిల్లా కలెక్టర్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని సహకరించిన అధికారులతో శాఖా పరమంటేలు తీసుకోవాలని స్థానికులు కలెక్టరనీ డిమాండ్ చేస్తున్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవం

**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చరిత్రలో మరో మైలురాయి:వార్డ్ ఇంచార్జ్ అవుట శ్రీనివాస్**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 4 సూర్య న్యూస్** : పట్టణం లో ప్రకాష్ నగర్ 9వ వార్డు రేషన్ షాప్ నెంబర్ 36 లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం



పంపిణీ కార్యక్రమంను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ ఇంచార్జ్ అవుట శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వలన దొడ్డు బియ్యం దొడ్డి దారిన వెళ్లాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యం ప్రతి పేదవాడికి కడుపునిండా తినే విధంగా ఉన్నాయి.ఇది ప్రజా ప్రభుత్వం,ప్రజాపాలన అని వార్డు ప్రజలు తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమానికి వార్డు ఇన్చార్జ్ అవుట శ్రీనివాస్ ధనలక్ష్మి,షాప్ డీలరు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు వల్లమల్ల రవికుమార్, ప్రవీణ్ కుమార్,బాలు నాయక్, వానరాశి వేణు,విజయ్, కోటేష్,శ్రీకాంత్,రాజేష్, రమేష్,చందు నాయక్,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల పంటలు నష్టపోయిన రైతులందరికీ...

# నష్టపరిహారం చెల్లించాలి: రైతు సంఘం నాయకులు

**నంద్యాల ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** అకాల వర్షాల వల్ల పూర్తిగా పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి .రామచంద్రుడు, సిపిఎం జిల్లా నాయకులు వి.బాల వెంకట్ , రైతుసంఘం నాయకులు రామకృష్ణ, ప్రభుదాస్ లు ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.శుక్రవారం రోజు వారు నంద్యాల మండలంలో బిల్లాలాపురంగ్రామంలో వరి పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. సుమారు 100 ఎకరాలలో పాలు పోసుకునే దశలో పూర్తిగా కిందికి పడిపోయి, ఏమాత్రం పెట్టుబడి కూడా రైతులకు అందకుండా పోయే విధంగా పంటనష్టం జరిగిందన్నారు.అత్యధికంగా పేద రైతులు, కౌలు రైతులు తీవ్రంగా పంట నష్టపోయిన పోయారు. నష్టపోయిన రైతులు తమ గోడును రైతుసంఘం నాయకులకు విన్నవించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులునంద్యాల మండలఅగ్రికల్చర్ ఆఫీసర్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే నష్టపోయిన పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలని, వెంటనే నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని



కోరారు. నంద్యాల మండలం తో పాటు బండి ఆత్మకూరు ,మహానంది మండలాల్లో వరి పంట చేతికి వచ్చిన దశలో పూర్తిగా నేలపాలై , తీవ్రమైన నష్టం వాటిలిందని, పెట్టుబడుల కోసం ఎకరాకు 40 వేల రూపాయల వరకు షుగర్ లెస్ ఓరి పంటకు పెట్టుబడిగా పెట్టారని, వీటికి తోడు ఎకరాకు 14 బస్తాలు కౌలు ఒప్పుకున్నారని, కనీస పెట్టుబడులు కూడా రాకుండా పూర్తిగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే అండగా నిలబడి, వారికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే మహానంది మండలంలో అరటి తోటలు పూర్తిగా గాలికి పడిపోవడం వల్ల తీవ్రమైన నష్టమే జరిగిందన్నారు. కావున జిల్లాలోని వ్యవసాయ అధికారులు మరియు ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వర్షాల వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి, నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి, వారికి నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో ఐదు సంఘం నాయకులు తో పాటు వరి పంట దెబ్బతిన్న బిల్లాలాపురం గ్రామ రైతులు దిబ్బన్న ,పెద్ద నాగరాజు, ఎన్ రామకృష్ణుడు, చిన్న మదర్సా, జంగిటి కృష్ణయ్య, విజయరాజు, మద్దిలేటి తదితర రైతులు కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులను తీర్చడమే లక్ష్యం

**చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 04 సూర్య న్యూస్** త్రాగునీటి ఇబ్బందులను తీర్చడమే ముఖ్య లక్షమని టిడిపి జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి





నాయుడు,తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవింద రాజులు పేర్కొన్నారు. శుక్రవారం పంచాయితీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో, యువోపిఆర్డి బాలన్న అధ్యక్షతన చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ త్రాగునీటి దాహుర్తి తీర్చడమే తమ యొక్క కర్తవ్యం అన్నారు. ఎండలు ఎక్కువ కావడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్ వచ్చే ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరసింహులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, మండల సీనియర్ సర్వేయర్ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ ఈరన్న, వీఆర్వోలు రెవెన్యూ చిప్పగిరి గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు జై భీమ్ టీవీ బరిగెల శివకు ఆహ్వానం

**హొళగుంద ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** ఏప్రిల్ నెల 14వ తేదీన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున హొళగుంద లో నిర్వహిస్తున్న సామూహిక వివాహాల



కార్యక్రమంలో పాల్గొని కొత్తజంటలకు శుభాకాంక్షలు తెలియజేయాలని జై భీమ్ టీవీ ఫౌండర్ ఎడిటర్ సీఈవో బరిగెల శివ ను సామూహిక వివాహాల కార్యక్రమ నిర్వాహకులు ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్ నగరం తార్నాకలోని జై భీమ్ టీవీ కార్యాలయంలో బరిగెల శివ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశలతో అందరికీ న్యాయం పేరుతో స్టగల్ ఫర్ జస్టిస్ అంటూ జైభీమ్ టివి ఆధ్వర్యంలో పేద సామాన్య అన్నగారిన వర్గాలతో పాటు అందరికీ న్యాయం కోసం కృషి చేస్తున్న జై భీమ్ టీవీ మరియు జై భీమ్ దిన పత్రిక ఫౌండర్ అండ్ ఎడిటర్ గా కృషి చేస్తున్న బరిగెల శివ కార్యక్రమంలో పాల్గొని వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలతో పేద సామాన్య మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆర్థిక వెసులు బాటును కలిగించేలా నిర్వహిస్తున్న సామూహిక వివాహ కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు న్యాయం న్యూస్ రిపోర్టర్ పంచకుండగ వెంకటేష్, ప్రతినిత్యం దినపత్రిక విలేఖరి కన్నారావు, భహుజన టైమ్స్ ఎండి దుర్గాప్రసాద్ అలేఖ్య విజయ్ కుమార్ మార్లమడికి రంగప్ప, మార్లమడికి రమేష్ కురవాలి ఉదయ్ కుమార్ దేశ పోరాటం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి



అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం.ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**మాజీ సర్పంచ్ వలంపట్ల ప్రవీణ్**

**వేములపల్లి ఏప్రిల్ 04సూర్య న్యూస్** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని,ఈ సన్న బియ్యాన్ని ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్ తెలిపారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యం కార్యక్రమాన్ని తహసీల్దార్ పుష్పలతతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, సన్నవడ్ల కు రూ.500లు, రూ.500లకు గ్యాస్, ఇలాంటి ఎన్నో ఆకర్షనీయమైన పథకాలతో పాటు ఇప్పుడు పేదలకు సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా పేద ప్రజలకు మేలుకల్గుతుందన్నారు. దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేస్తుంది.అర్హులైన పేదప్రజలకు ప్రభుత్వం నేరుగా అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుష్పలత,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లయ్య, వల్లంపట్ల కోటయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కోల పెద్ద సైదులు, గురువయ్య,అవిరెండ్ల సతీష్,మెరుగు నర్సయ్య, వాకిటి బిక్షం,అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు మంద కృష్ణ మాదిగను...

# ఆహ్వానించిన నిర్వాహకులు

**హొళగుంద ఏప్రిల్ 04 సూర్య న్యూస్:-** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు... ఉద్యమ నేత.... మహాజన నాయకుడు మందకృష్ణ మాదిగ ను ఏప్రిల్ నెల 14వ తేదీన హొళగుందలో నిర్వహించనున్న సామూహిక వివాహాలకు హాజరుకావాలని నిర్వహకులు ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నేతలు ఆహ్వానం పలికారు.శుక్రవారం హైదరాబాద్ నగరంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను కలిసి సామూహిక వివాహాల ఆహ్వాన పత్రికను అందజేశారు. సామూహిక వివాహ కార్యక్రమ నిర్వాహకులు పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక వెసులుబాటును కలిగించేలా ఏప్రిల్ 14వ తేదీ హొళగుందలో నిర్వహిస్తున్న



సామూహిక వివాహ కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ జయంతి రోజున పెళ్లి చేసుకునే నూతన జంటలను ఆశీర్వదించాలని కోరారు.అంబేద్కర్ జయంతి రోజున పెళ్లి చేసుకునే జంటలకు ఒక మధురానుభూతిగా నిలిచిపోతుందని అందులో భాగస్వాములు కావాలని కోరారు. ఇందుకు స్పందించిన మందకృష్ణ మాదిగ అంబేద్కర్ జయంతి రోజు పెళ్లి చేయడం మంచి సంస్కృతికి సాంప్రదాయానికి ఉదాహరణ అని ఇందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పంచగుండుగా వెంకటేష్, కన్నారావు, మార్లమడికి రంగప్ప, దుర్గాప్రసాద్, మార్లమడికి రమేష్, అలేఖ్య విజయకుమార్, కురువల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అన్న ప్రసాద దాతృత్వం

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సహకారంతో 22వ రోజు అన్న ప్రసాదం కర్నాటి కే ఎన్ ప్రసాద్ వారి





మనవడు వివాహ సుబ్రహ్మణ్యం పుట్టినరోజు సందర్భంగా వారు దాతృత్వం వహించారు. గ్రంథాలయంలో గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. మిర్యాలగూడ పట్టణం,పరిసర గ్రామాల నుండి వచ్చినవారికి మధ్యాహ్న అన్న ప్రసాదం అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్,మిల్లర్స్ అసోసియేషన్ వారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్,మిర్యాలగూడ ఎమ్మార్వో హరిబాబు,లయన్ కర్ణాటక రమేష్,ముక్కాపాటి వెంకటేశ్వర్లు,కోలా సైదులు ముదిరాజ్,లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బి యం నాయుడు,ఏచూరి మురారి భాగ్యలక్ష్మి దంపతులు , మిర్యాలగూడ చైతన్య జనసేవ సంఘం, దివ్యంగా ప్రెసిడెంట్ లయన్ సింగు రాంబాబు,మేరు లైన్స్ క్లబ్ తరుణ అధ్యక్షులు క్యామ వెంకటేశం, లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ భాస్కర అధ్యక్షులు కర్ర రాంరెడ్డి, మిట్టపల్లి భాస్కర్ సామా శ్రీనివాస్ బాణాల శ్రీనివాస్ రెడ్డి, మీడియా మిత్రులు, మిర్యాలగూడ ఆల్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్ కు సన్మానం చేసిన...

# రూరల్ ఎస్సై శ్రీనివాసులు



**ధర్మవరం ఏప్రిల్ 04 సూర్య న్యూస్** మండల పరిధిలోని కునుతురు గ్రామానికి చెందిన బాబావలి తన ఆటోలో ఒక ప్రయాణికుడివి మొబైల్ పడిపోయి ఉండగా సదరు మొబైల్ ను రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. తదుపరి రూరల్ ఎస్సై శ్రీనివాసులు మొబైల్ ని స్వాధీనం చేసుకొని, విచారణ జరిపించగా ఆ మొబైల్ ఎండోమెంట్ ఆఫీసర్ సెల్ఫోన్ గా గుర్తించడం జరిగింది. తదుపరి ఆ ఫోనును ఎండోమెంట్ ఆఫీసర్కు అప్పగిస్తూ తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ బాబావలిని రూరల్ ఎస్సై ఘనంగా సన్మానించారు.

### తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన

# వ్యవసాయ, రెవిన్యూ అధికారులు

**మహబూబాబాద్ ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని సంగ్య తండా, వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో రాత్రి కురిసిన వర్షాలకు తడిసిన మొక్కజొన్న



పంటలను మండల వ్యవసాయ అధికారి బి, రాంజీ,రెవిన్యూ అధికారి ఆర్ఐ నారాయణ పరిశీలించారు. దీనిలో భాగంగా రైతులు తమ మొక్కజొన్న పంటను ఎత్తనా ప్రదేశంలో అరపోసుకోవాలని సూచన చేశారు.రాబోయే రెండు రోజులు రైతులు మొక్కజొన్న, మిర్చి, పంటలను జాగ్రత్తగా ఎత్తనా ప్రదేశంలో పోసుకొని టార్పాలిన్ కప్పుకొని ఉండాలని, తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవాలని రైతులకు వ్యవసాయ అధికారి రాంజీ సూచనలు ఇచ్చారు,దీనిలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.


**ప్రస్తుత వాతావరణ పరిస్థితులు - వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించిన సమాచారం ప్రకారం, జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో అక్కడక్కడ వడగళ్ళ వర్షం ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం ఉన్నదని రైతులకు తెలిపారు.ఈ నేపథ్యం ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది.

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో

# శ్రీరామనవమి రోజున సీతారాముల కళ్యాణం

**గుంతకల్లు ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిత్య అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది.ఆలయ ధర్మకర్త





పరశురాముడు అర్చకులు చెన్నకేశవ రాకేశ్ స్వామి మాట్లాడుతూ అందరూ ఆహ్వానితులే 06-4-25 ఆదివారం ఉ. 9:30 ని నుండి శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మహా వైభవంగా కనులు పండుగగా 9.30 ని.లకు శ్రీ రాములవారిని పెళ్ళికొడుకు నీ చేసే కార్యక్రమం సీతమ్మ వారి పెళ్లి కూతురుగా ఎదుర్కోనీ కార్యక్రమం పెళ్లి సంప్రదాయాల్లో భాగంగా మహిళలచే పసుపు కొమ్ములను దంచుట కోలన్నలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందోత్సవాలతో సీతారాముల కళ్యాణ తలంబ్రాలు కార్యక్రమం స్వామి అమ్మవారి పల్లకి సేవ భద్రాది రాముని కళ్యాణ మహోత్సవమును తలపించేలా జరుగును కావున భక్తులు మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందాలని మధ్యాహ్నం సాంప్రదాయ వంటకాలతో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగినది. ఆలయ కమిటీ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరుశురాముడు దంపతులు మరియుఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు శివరత్న, మురళి, నారాయణ ,శశికళ ,మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 2025 గోదావరి పుష్కర పనులు పరిశీలించిన అధికారులు

**ఆత్రేయపురం ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** గోదావరి పుష్కరముల 2025 ఆలయ అభివృద్ధి పనులను అధికారులు పరిశీలించారు. శుక్రవారం ర్యాలీ గ్రామంలో కాకినాడ దేవదయ



ధర్మదాయ శాఖ డి.ఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో చేయవలసిన పనులు, ఉమా కమాండలేశ్వర స్వామి ఆలయంలో, అలాగే వాగ్దేవి నగర మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో, అన్నదాన సత్రం, పనులు వారు పరిశీలించారు. ముఖ్యంగా జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ఈవో భాగవతల వెంకటరమణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు పలు సూచనలు చేశారు. అలాగే గ్రామ నాయకులు మెర్ల నాగయ్య పాల్గొన్నారు.

# మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యం

### : రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి

### గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచేలా చర్యలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యమని రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హోటల్ లో విలువ ఆధారిత మార్కెటింగ్ ( వాల్యూ చేంజ్ డెవలప్మెంట్ అండ్ మార్కెటింగ్ ఇంటర్వెన్షన్) పై రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు ఫ్లిప్కార్ట్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కందులు, వేరుశనగ, బియ్యం, చిరుధాన్యాలు, తదితర పంటలలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పిడిలు, డిపిఎంలు, అత్యంత ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. రైతుల పండించే పంటలలో నాణ్యత చాలా ముఖ్యమన్నారు. మార్కెట్తో అనుసంధానించబడిన ఉత్పత్తిదారుల సమూహాలను స్థాపించడానికి అట్టడుగు వ్యవసాయ వర్గాల నుండి గ్రామీణ మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం %ఖీశ్రీఅజూఝతీ% కృషి చేస్తోందన్నారు. వాల్యూ చైన్ డెవలప్మెంట్ (వేరుశెనగ, బెంగాల్ గ్రాము, మొక్కజొన్న మరియు మినుములు) మార్కెటింగ్ ఇంటర్వెన్షన్పై ఫ్లిప్కార్ట్ (%మీఖ% భాగస్వామి) సహకారంతో 4 ఏప్రిల్ 2025న పైలట్ ప్రాతిపదికన అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్షాప్ నిర్వహించబడుతోందన్నారు. దీనిని రైతులంతా ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హోటల్లో రీజినల్ లెవెల్ వర్క్ షాప్ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో అనంతపురం, శ్రీ సత్య సాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన పిడీలు, డిపిఎంలు, ఏపీఎం- ఎఫ్పిఓలు, ఎఫ్పిఓ బోర్డు డైరెక్టర్స్, ఏపీఎంలు- ఎంఎస్ లు పాల్గొనడం




జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఫ్లిప్ కార్ట్ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) ఆధ్వర్యంలో ఎంఓయు కుదుర్చుకున్నారన్నారు. అందులో భాగంగా ఐదు జిల్లాలకు సంబంధించి తొలి వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలాంటి గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దళారుల ఇబ్బందులు లేకుండా ప్రతి కేజీకి ఎక్కువ ధరను తీసుకొచ్చేలా మంచి ఆలోచనను రాష్ట్ర ముఖ్యమంత్రి చేశారని, తద్వారా జిల్లా కేంద్రంలో ఈ వర్క్ షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీనిని విజయవంతం చేస్తూ ఈ వర్క్ షాప్ ను ప్రారంభించుకున్నామని తెలిపారు. నిర్ణీత గడువులను నిర్ణయించుకుని రాబోయే రోజుల్లో దీనిని ఎలా అమలు చేస్తామనే అంశంపై ఇందులో చర్చించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఫ్లిప్ కార్ట్ సంస్థ రెండు రాష్ట్రాలతో ఎంవోయులు కుదుర్చుకోవడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత తొలి వర్క్ షాప్ ను జిల్లాలో నిర్వహించడం శుభసూచకం అన్నారు. జిల్లా యంత్రాంగం నుంచి ఫ్లిప్ కార్ట్ వారికి సంపూర్ణ సహకారం అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. మైక్రో ఇరిగేషన్ మరియు ఉద్యాన రంగంలో అనంతపురం జిల్లా రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఉందన్నారు. ఫ్లిప్ కార్ట్ లాంటి సంస్థ రైతుల ఉత్పత్తులను కొనాలంటే పంట నాణ్యత చాలా ముఖ్యమన్నారు. ఈ అంశంలో రైతులకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయి సహకారం అందించాలని, రైతులకు తగు సూచనలు, సలహాలు అందజేయాలని సూచించారు.ఈ వర్క్షాప్ యొక్క లక్ష్యాలకు సంబంధించి వ్యవసాయ ఆధారిత సరుకుల కోసం వాల్యూ చైన్ డెవలప్మెంట్పై కీలకమైన సెర్ప్ జిల్లా-స్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం, %ఖీూూ% ద్వారా మార్కెటింగ్ వ్యూహాలను ప్లాన్ చేయడం మరియు అమలు చేయడంపై సాంకేతిక మార్గదర్శకత్వం అందించడం, సామూహిక మార్కెటింగ్ మరియు స్థిరమైన జీవనోపాధి అభివృద్ధిలో ఉత్తమ పద్ధతులపై జ్ఞాన-భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ వర్క్షాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమాలపై సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ పూర్తిగా వివరించారు.ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ కార్పొరేట్ వ్యవహారాలు అసోసియేట్ డైరెక్టర్ గిరీష్ నాయర్ మాట్లాడుతూ దేశంలో ఫ్లిప్కార్ట్ సంస్థ 20 కోట్ల రూపాయల విలువ చేసే ఉత్పత్తులను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 కోట్ల రూపాయల విలువైన ఉత్పత్తులను ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమకు నాణ్యత చాలా ముఖ్యమని, ఎఫ్ఎస్-ఎస్ఐ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉత్పత్తులు ఉండాలన్నారు. మిల్లెట్స్, తదితర పంటలు తమ నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఫ్లిప్ కార్ట్ కిరాణా సోర్సింగ్ అసోసియేట్ డైరెక్టర్ ఉదయ్ రాయపరెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రూప్ ప్రభుత్వ మరియు కార్పొరేట్ వ్యవహారాలు సీనియర్ మేనేజర్ డాక్టర్ డిపు థామస్ జాయ్ ఫ్లిప్కార్ట్ సంస్థ రైతుల నుంచి పంటలు ఎలా కొనుగోలు చేస్తారు, గ్రేడింగ్, నాణ్యత, తదితర అంశాల గురించి వివరించారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్పిఓలు రైతులు పండించిన ధాన్యాల స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి బి.ఈశ్వరయ్య, ఇతర జిల్లాల డీఆర్డీఏ పిడిలు నరసయ్య, ఆనంద్ నాయక్, శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రాసరి మేనేజర్ గిరిబాబు, సెర్ప్ అదనపు డైరెక్టర్ సరళ, సెర్ప్ అదనపు డైరెక్టర్ మహిత, డీఆర్డీఏ-వెలుగు డిపిఎం బి.గంగాధర్, జిల్లా సమాఖ్య సెక్రెటరీ, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు

**సోమందేపల్లి ఏప్రిల్ 04 సూర్య న్యూస్** సోమందేపల్లి సాయి నగర్ ప్రాంతంలో ఈనెల 1న జరిగిన మర్డర్ కేసు విషయంలో ముద్దాయి పిచ్చిగుంట మారెప్పను గురువారం అరెస్ట్



చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించినట్లు పెనుగొండ సిఐ. రాఘవన్ తెలిపారు. సాయి నగర్ కు చెందిన మారెప్ప మరియు పిచ్చిగుంట్ల నారాయణ మధ్య గత కొంతకాలంగా యశోద యొక్క సంసారం విషయంలో చిన్న చిన్న మనస్పర్ధలు వలన గొడవలు జరుగుతూ ఉండేవని తెలిపారు. అయితే మృతుడు నారాయణ యొక్క చిన్నన్న అయిన నాగరాజు కొడుకు నరసింహులు తన స్నేహితుడు గణేష్ కు డబ్బులను అప్పుగా ఇచ్చినందున ఆ విషయంలో 31.03.2025వ తేదీన సాయంత్రం ఇద్దరి మధ్య గొడవ జరగగా అప్పుడు సదరు మారెప్ప దురుద్దేశంతో గణేష్ కు సపోర్టుగా వచ్చి నరసింహులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ విషయంలో తన తల్లి గంగమ్మ మారెప్పను మందలించగా ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని మరుసటి రోజు అనగా 01.04.2025 వ తేదీన మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో నారాయణ తన అన్న అంజి, నరసింహులు ముగ్గురు భోజనం చేస్తూ ఉండగా మారెప్ప పాత మనస్పర్ధలు గుర్తుకు తెచ్చుకుని నారాయణ ఇంటిలోకి వచ్చి తన తల్లి గంగమ్మను కొట్టగా, అది చూచి నారాయణ ఆమెను కాపాడ్డానికి వెళ్లడంతో సదరు మారెప్ప నారాయణ చాతి మీద పిడుగుద్దులు గుద్దుతూ ఉండగా అంజి, నరసింహులు విడిపించడానికి వెళ్లగా వారిని కూడా కట్టితో కొట్టి రక్త గాయాలు కలిగించాడు.మారెప్ప కొట్టిన దెబ్బలకు నారాయణ అక్కడే చనిపోగా ఈ ప్రయత్నంలో మారెప్ప కిందపడి తనంతటతానుగా తలకు రక్తదానం కలిగించుకున్నాడు. గాయపడినందున పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా ఈ విషయంలో యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు మారెప్ప మీద కేసు నమోదు చేయడమైనది. క్రైమ్ నెంబర్..32/2025 యు/స్ 103(1),118..1, బి ఎన్ ఎస్ సెక్షన్లో నమోదు చేయడం జరిగిందన్నారు.నిన్నటి దినం అనగా 03.04.2025 వ తేదీన సాయంత్రం 6 గంటల సమయంలో మారెప్పను నల్లగొండ్రాయునిపల్లి క్రాస్ వద్ద పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రాఘవన్, అరెస్టు చేసి డిమాండ్ కు తరలించడం జరిగింది.

# మానవులకు చేసే సేవ దైవ సేవతో సమానం..

### కన్వీనర్ నామా ప్రసాద్

**ధర్మవరం ఏప్రిల్0 4 సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి అన్నదాన కార్యక్రమం మానవులకు చేసే సేవ దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 380 మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను వైద్యు లు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఈ అన్నదాన




సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి తులుసమ్మా, వెంకటస్వామి వారు నిర్వహించడం పట్ల ఆ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల సహాయ సహకారములతోనే ఇటువంటి సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, పుట్టపర్తి బాబా ఆశీస్సులతో భక్తాదులు కూడా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరంలాగా మారాయి, ఎంతోమందికు స్ఫూర్తిని ఇస్తున్నాయని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, రోగులు తరఫున శ్రీ సత్య సాయి సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## పంప్డ్ స్టోరేజ్ పై రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ


**యాడికి ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని చింతలాయపల్లె గ్రామంలో నిర్మిస్తున్న పంపు స్టోరేజ్ పై నాలుగవ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కుందనకోట గ్రామం నందు మరియు మధ్యాహ్నం 12:30 కు చింతలాయపల్లి గ్రామం నందు పంప్డ్ పవర్ స్టోరేజ్ ప్రాజెక్టు విషయమై భూమి కోల్పోతున్న రైతుల సామాజిక స్థితిగతుల అంశమై గ్రామసభ నిర్వహించడం అయినది.ఈ గ్రామ సభలకు రెవెన్యూ డివిజనల్ అధికారి, గుంతకల్లు , ఏపీ జెన్ కో ఈ.ఈ. మరియు డి.ఈ., యాడికి మండల తాసిల్దారు ప్రతాప్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మరియు ఆర్ అండ్ బి ఏ ఈ హాజరయ్యి ఈ ప్రాజెక్టు వలన కలుగు ప్రయోజనాలను తెలుపుతూ గ్రామస్తుల సందేహాలను నివృత్తి చేయడమైనది.






# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**గోనెగండ్ల ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** సమాజంలో ఐకమత్యంతోపాటు అనురాగాన్ని, ఆత్మీయతలను పాదుకొల్పేది ఆధ్యాత్మికత మాత్రమేనని, అటువంటి ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, అల్వాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం





భగవద్గీ తలపై ధర్మ ప్రచారకులు దమాం జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డిగారి వెంకట్రామిరెడ్డి, తిమ్మాపురం మురహర రెడ్డి, యు. సోమన్న, టైలర్ సోమన్న, కరెన్న, సి. నారాయణ, బోయ వెంకటేశ్వర్లు, కె. నారాయణరెడ్డి, జగదీష్, బి.జయరాముడు, బి.సోమిరెడ్డి, కౌలుట్ల, తులసి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సలహాదారులుగా

# బద్వేల్ గురుమూర్తి

**కడప బ్యూరో ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సలహాదారులు గా బద్వేలు గురుమూర్తి ని నియమించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి



రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడు తుందని,సమాచార హక్కుచట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు తనవంతు కృషి చేయాలని బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారులు గురుమూర్తి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో అవినీతి రహిత సమాజం కోసం తనవంతు కష్టపడి పనిచేస్తానని, సమాచార హక్కుచట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సాయశక్తులా కృషి చేస్తానన్నారు.సమాజంలో మార్పు కోసం పనిచేస్తున్న ఆర్ ఎఫ్ ఆర్టీఐ కి కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లా కేంద్రంలో జరిగే హార్టికల్చర్ సదస్సు సందర్భంగా

# కరపత్రాల విడుదల

**పంట దళారుల నుంచి రైతులను కాపాడండి**

**రైతు సంఘ నాయకుడు వెంకట్రాముడు**

**పెద్దవడుగూరు ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** జిల్లా పరిషత్ హాలు నందు ఈనెల 8వతేదీన జరిగే రాష్టస్థాయి హార్టికల్చరల్ సధస్సు జయప్రధము చేయాలని ఆంధ్రప్రధేశ్



రైతుసంఘము ఆధ్వర్యములో పెద్ద వడుగూరు మండల కేంద్రములో కరపత్రాలు విడుధల చేయడము జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ,తాడపత్రి నియోజకవర్గ ప్రాంతం సపోటా ,మామిడి, దానిమ్మ ,చీని అరటి, నిమ్మ జామ ,రేగు,అల్లనేరడితోపాటు అనేక పండ్ల తోటలు సాగు చేయడం జరుగుతుంది . అందులో భాగంగా పెద్దవడుగూరు మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి తదనంతరము మామిడి తోటను పరిశీలించడం జరిగినది. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు ఉద్యాన పంటలను జిల్లాలో రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే లాభసాటి ధర లేక మరోపక్క కోల్డ్ స్టోరేజ్ లు జ్యూస్ ఫ్యాక్టరీలు లేక పండ్లు గిట్టుబాటు లేకున్నా నష్టానికి అమ్ముకోవడం జరుగుతున్నది. మరోపక్క దళారుల వ్యవస్థ అధికమవుతున్నది అందు కోసం పండ్లు కాయగూరలు పండించే రైతుల సమస్యలపై డ్రైల్యాండ్ హార్టికల్చరల్ సమస్యలపై సదస్సు జరుగుతున్నది కావున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు హాజరవుతున్నారు అందుకోసంఈ నెల8వ తారీఖున జిల్లాకేంద్రములోని జిల్లాపరిషత్ హాలునంధు జరిగే రాష్టస్థాయి హార్టికల్చరల్ సధస్సు జరుగుతుంది. కావున జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు వచ్చి సదస్సులో సలహాలు సూచించి సధస్సును జయప్రదం చేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా పిలుపు నివ్వడమైనది.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ సిపిఐ మండలసహాయ కార్యదర్శి రంగస్వామి ,వడుగూరుశాఖాకార్యదర్శి,రంగనాయకులు, అల్లా బకాష్, సుధాకర్ గౌడ్ ,నాగేంద్ర, శ్రీనివాస్ రెడ్డి ,మల్లికార్జునయ్య,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### 1.20 కోట్ల రూపాయలతో మండలంలో

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**బిక్కవోలు ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం లో స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా






సుమారు కోటి 20 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం గావించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాపురంలో 38.82 లక్షల రూపాయలతో 10 సీసీ రోడ్లు, 21 లక్షల రూపాయలతో 2 సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అదేవిధంగా రంగాపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 3 లక్షల 20 వేల రూపాయలతో గ్రామంలో ఏర్పాటు చేసిన 21 సీసీ కెమెరాలను ప్రారంభించడం అనంతరం ఇల్లపల్లిపాకలులో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన , ఆర్ఎస్ పేటలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన,ఉల్లపల్లిలో 30 లక్షల రూపాయలతో 3 సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు చెయ్యడం జరిగిందని గతం ప్రభుత్వ పాలనతో అభివృద్ధి అడుగంటుకుపోయిందని కూటమి ప్రభుత్వం రాగానే అభివృద్ధి దిశగా వెళుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం

**హిందూపురంఏప్రిల్ 04 సూర్య న్యూస్** స్థానిక మండలం చిన్నగుడ్డంపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు శుక్రవారం సరస్వతి పూజ ఘనంగా




జరుపుకున్నారు.పాఠశాల యందు జరిగిన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి గంగప్ప , హిందూపురం పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు రామాంజనేయులు ముఖ్యఅతితి గా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన ఉపాధ్యాయులుగా 12 సంవత్సరాలు పాటు పనిచేసిన నాగమణి ని పాఠశాల ఉపాధ్యాయులు ప్రమీల , పద్మావతి , పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులు, విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని, క్రమశిక్షణతో ఉండాలని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఆపద సమయాలలో మహిళలకు ఉపయోగపడే శక్తి యాప్ పట్ల...

# విస్తృతంగా అవగాహన చేయండి :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు ఏప్రిల్ 04సూర్య న్యూస్ :**








మహిళలు/అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమల్లోకి తీసుకొచ్చిన శక్తి యాప్ పట్ల జిల్లాలో విస్తృతంగా అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లాలోని పోలీసు అధికారులు, శక్తి టీమ్స్ కు ఆదేశాలు జారీ చేశారు.ప్రతీ మహిళ తమ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందేలా చైతన్యం చేయాలన్నారు.శక్తి యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈనేపథ్యంలో జిల్లాలో గృహిణిలు, ఉద్యోగినులు,విద్యార్థినిలు, ఇలా వివిధ వర్గాల మహిళలు/ అమ్మాయిలు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణ లో మహిళ పియస్ సిఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లాలో 5 శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేశారు.కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో మహిళలు , చిన్నారుల పై జరుగుతున్న నేరాలను నియంత్రించడం కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఆయా పాఠశాలలు, కళాశాలలు ,షాపింగ్ మాల్స్ , సమావేశాలు, వీడియోలతో విద్యార్థులకు అవగాహన చేశారు.మహిళలకు శక్తి టీమ్ %బూూ% యాప్ ఉపయోగాలు,గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ , బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, ఫోక్సో ,సామాజిక మాధ్యమాల వినియోగం,అత్యవసర సేవలు – హెల్ప్ లైన్ నెంబర్లు మరియు ఇతర మహిళా సంబంధిత నేరాలపై విద్యార్థినలకు, మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించారు.డయల్ 112 / 1098/ 181,సైబర్ మోసాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**రాయితీపై వ్యవసాయ యంత్రాలు పంపిణీ**

**మహానంది ఏప్రిల్ 04 సూర్య న్యూస్** రైతుల సంక్షేమానికి ప్రభు త్వం కృషిచేస్తోందని కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. మహానంది మండలం బుక్కాపురం




గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి రైతులకు ప్రభుత్వ రాయితీపై వ్యవసాయ యంత్రాలు పనిముట్లు పంపిణీ చేశారు. శుక్రవారం వ్యవసాయ శాఖలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీతో రూ.12 లక్షల రూపాయల వ్యవసాయ పనిముట్లను 20 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు పథకాలను అమలు చేసుకుంటూ వస్తోంది అని అన్నారు. దీనిలో భాగంగానే అర్హులైన వారికి పెన్షన్లను ఒకేసారి అందించింది ఏపీ ప్రభుత్వం. ఒకటో తేదీన మూడు నెలల పెండింగ్ పెన్షన్లు ఇచ్చి ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఇటు రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తోంది. అర్హత ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20వేలు ఇస్తున్నారు.రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ సబ్ మిషన్ కింద 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లను అందజేస్తోంది. బ్రష్కట్టర్లు, పవర్ టెల్లర్లు, సస్యరక్షణ, చేతి, పవర్ స్ప్రేయర్లు, ట్రాక్టరుతో నడిచే బూమ్ వంటి పరికరాలను 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఇవ్వనున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు,మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నేతలు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కంచర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ బ్యాంకు రుణాల దరఖాస్తులను పరిశీలించిన అధికారులు

**ఆత్రేయపురం ఏప్రిల్ 04సూర్య న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయములో శుక్రవారం సబ్సిడీ రుణాల అప్లికేషన్లు అధికారులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవాడు వివిధ వృత్తుల



వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి సబ్సిడీ రుణాలు అందజేయనుంది. వ్యాపారులు వివిధ పరికరాలు కొనుగోలు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెబ్ సైట్ లో ఆన్లైన్ చేసుకున్న వారికి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట రామన్, సంబంధిత బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 10 గంల నుండి సాయంత్రం గం.5.00లవరకు కాపు, బి.సి. ఇ.డబ్ల్యు.ఎస్. కార్పోరేషన్ ఋణాలకుసంబందించి వివిధ గ్రామాలలో దరఖాస్తుదారులను అధికారులు పరిశీలించారు. దరఖాస్తు చేసుకొనిన285 మంది దరఖాస్తుదారులకు 195 మంది హాజరైనారని ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ తెలిపారు.ఈ కార్యక్రమములో మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

### రాయలసీమ రైతులకు


# ద్రోహం చేస్తున్న కూటమి

**రాయలసీమ ఎత్తిపోతలపథకం అనుమతులు ఇవ్వని కూటమి ప్రభుత్వం**

**ఇన్సూరెన్స్ ఇన్పుట్సబ్సిడీ వెంటనే ఇవ్వాలి**

**వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** గుత్తి మండలం కొత్తపేట వద్ద వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రైతులకు కూటమి ప్రభుత్వం మరోసారి తీవ్ర ద్రోహం చేస్తోంది అని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకం దాదాపు పూర్తయిన దశలో



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ బీజేపీ ,టీడీపీ, జనసేన కలిసి అనుమతులు రద్దు చేశారు.ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలు వీళ్ళ నాటకాలు గుర్తుపెట్టుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసేదిపోయి సిమెంట్ లైనింగ్ వేస్తూ అనంతపురం జిల్లా రైతులకు మరణ శాసనం రాస్తున్నారన్నారు.ఇప్పటికే వర్షాలురాక భూగర్భజలాలు అడుగంటి తాగు సాగునీటికి తీవ్ర ఇబ్బంది అవుతాయి కనుక వెంటనే కాలువను వెడల్పు చేసి రాయలసీమ ఏత్తిపోతలపథకం ద్వారా జిల్లాకు వంద టీ.ఎం.సీల జలాలు ఏటా తరలిస్తే రైతులకు ఉపయోగం అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి రైతుల ఖాతాలో ఒక్కరూపాయి వెయ్యలేదన్నారు. ఒక్కపంటకు కనీసం మద్దతు ధర కూడా లేదు అన్నీపంటలకు మద్దతు ధర ఇవ్వాలి.ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కట్టాలని నాయకులు ప్రభుత్వం కు విజ్ఞప్తి చేసారు.ఇన్పుట్సబ్సిడీ కూడా ఈ సంవత్సరం ఇవ్వకుండా రైతులను మోసం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రామరంగా రెడ్డి ,గోపాల్ రెడ్డి, హరినాథ్, కోటేశ్వరరావు ,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బేతేలు చర్చి ప్రారంభోత్సవం

**రెడ్డిగూడెం ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మండలం కేంద్రంలో బేతేలు చర్చి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.గాస్పెల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, బిషప్ బి. ఏసుపాదం ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి మందిరాన్ని ప్రారంభించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు ప్రత్తిపాటి ఇస్సాకు, ఎలిజబెత్ దంపతులు వారిచే స్థాపించిన సంఘానికి వారి కుమారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, సుష్మా షారోను దంపతుల చే ఒక శాశ్వత మందిరం నిర్మాణం పూర్తి కావడం దైవ సంకల్పం అని అన్నారు. ఈ మందిరం అనేక ఆత్మల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రార్థనా మందిరం ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె రత్నాకర్, కె ఎహెస్గేల్, ఆదాంఎలీషా, రెవ జి. విశ్వనాథ్, బెతెల్ చర్చ్ సంఘస్తులు, విశ్వాసులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# యాదవుల ఐక్యత కోసం ముందుకు సాగుదాం

**మండల యాదవ సంఘం నాయకులు**

**సోమందేపల్లి ఏప్రిల్ 04 సూర్య న్యూస్** మండల వ్యాప్తంగా ఉన్న యాదవ కుల బాంధవులు శుక్రవారం పాత ఊరు లోని కాలమ్మ గుడి ప్రాంగణంలో శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఏ.జీ లక్ష్మీనరసింహులు యాదవ్, కొత్తపల్లి వెంకటరమణ యాదవ్, గౌరవ సలహాదారులు జి.పి నరసింహులు యాదవ్, నలగొండ్రాయుని పల్లి విజయ భాస్కర్ యాదవ్, అధ్యక్షులుగా జి.మహేష్ యాదవ్ ,ఉపాధ్యక్షులుగా అమర్నాథ్ యాదవ్, చల్లపల్లి మధు యాదవ్ ,ప్రధాన కార్యదర్శిగా గోపాల్ యాదవ్, కోశాధికారిగా ఏ.జీ నర్సింహమూర్తి యాదవ్, సహాయ కార్యదర్శి లు గా కొత్తపల్లి ఆంజనేయులు యాదవ్ ,నాగరాజు యాదవ్ , ప్రచార కార్యదర్శిగా డీలర్ రమేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా నలగొండ్రాయుని పల్లి రామకృష్ణ యాదవ్ ,చెన్నాపురం రామ్మోహన్ యాదవ్ , వెంకటేష్ యాదవ్ ,డిఎల్ రోడ్ శ్రీనివాసులు యాదవ్, డిఎల్ రోడ్ డిసిఆంజనేయులు యాదవ్ , నక్కల గుట్ట ముత్యాల యాదవ్, తదితరులను ఎన్నుకున్నారు అదేవిధంగా అదేవిధంగా యువజన నూతన కమిటీ కూడా ఎన్నిక చేసుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా హరి కృష్ణ యాదవ్, సప్తగిరి కాలనీ రమేష్ యాదవ్ ,గౌరవ సలహాదారులుగా గీతా నగర్ శివానంద యాదవ్



,మధురానగర్ శ్రీనివాసులు యాదవ్ ,యువజన అధ్యక్షులుగా మైలారి యాదవ్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి మధు యాదవ్ ,సప్తగిరి కాలనీ సురేంద్ర యాదవ్ ,ప్రధాన కార్యదర్శి నక్కలగుట్ట ఓబులేష్ యాదవ్ ,సహాయ కార్యదర్శిలుగా కొత్తపల్లి మురళి యాదవ్ ,ద్వారకమై నగర్ బద్రీనాథ్ యాదవ్ ,కోశాధికారిగా నలగొండ్రాయుని పల్లి రాము యాదవ్ ,సహాయ కోశాధికారిగా గోపాల్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా శివానగర్ ఉపేంద్ర యాదవ్, కార్యవర్గ సభ్యులు గా పాత ఊరు నరేష్ కుమార్ యాదవ్, డిఎల్ రోడ్ గోపాల్ యాదవ్, మధుర నగర్ గణేష్ యాదవ్ ,తదితరులు ఎన్నిక చేసుకున్నారు ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య జిల్లా యాదవ సంఘం నాయకులు వరప్రసాద్ ముఖ్యంగా హాజరయ్యారు మండల వ్యాప్తంగా



ఉన్న యాదవులను ఐకమత్యం చేసుకొని యాదవ్ కుల అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మహేష్ యాదవ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజగోపాల్ యాదవ్ , సంజీవ రాయుడు యాదవ్ , మధు యాదవ్ ,సాంబశివ యాదవ్, కే శివ యాదవ్, రామాంజనేయులు, బి ఎన్ ఆదినారాయణ యాదవ్, మైలార్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, మల్లేష్ యాదవ్ ,చిరు యాదవ్ ,భాస్కర్ యాదవ్, కృష్ణ యాదవ్, ఈశ్వరప్ప యాదవ్ , నంద కృష్ణ యాదవ్ రామంజి యాదవ్ టీజీ వెంకటేష్ యాదవ్ శ్రీనివాసులు యాదవ్ , హెచ్ రామకృష్ణ యాదవ్,బి నాగరాజ్ యాదవ్ ,తదితరులు వందలాదిమంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### లక్ష్మీపతి రాజును కలసిన....

# తెలుగు యువత ఉపాధ్యక్షుడు



**చౌడేపల్లి ఏప్రిల్04 సూర్య న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీపతి రాజును శుక్రవారం పుంగనూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు సి. నాగరాజరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో నెలకొన్న పరిస్థితులు గురించి ఆరాతీశారు. అలాగే మండలంలోజరుగుతుళన్న అభివృద్ధి పనులు, ఎక్కడెక్కడ ఎలా జరుగుతున్నాయో తెలుసు కున్నారు. ఈ యన వెంట తెలుగుదేశం పార్టి మండల నాయకులు కార్తీక్, హరిరాయల్, విద్యాసాగర్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీమత్ కాశి జగద్గురుల అడ్డపల్లకి మహోత్సవాన్ని

# జయప్రదం చేయండి

**-మండల వీరశైవ లింగాయత్ సంఘం**

**హొళగుంద ఏప్రిల్ 4 సూర్య న్యూస్:** మండలకేంద్రంలోని స్థానికంగా శ్రీ సిద్దేశ్వర ఆలయ ప్రాంగణంలో ఈనెల 17,18 వ తేదీన నిర్వహించబోయే శ్రీమత్ కాశీ జగద్గురు



స్వామి వారి అడ్డపల్లకి మహోత్స వాన్ని ప్రజలు భక్తులు జయప్రదం చేయాలని మండలంలోని వీరసేవ లింగాయత్ సంఘం సభ్యులు భక్తులను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఈర్ల కట్ట వద్ద గల మఠం నందు వారు వీరశైవ లింగాయత సంఘం తరపున సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీ నుండి 18వ తేదీ వరకు మండల కేంద్రంలోని స్థానిక సిద్దేశ్వర ఆలయం వద్ద సంగీత యుక్త ఇష్ట లింగ మహా పూజా కార్యక్రమం జరుగుతోందని అంతేకాకుండా ఈనెల 30వ తేదీన బసవ జయంతి పురస్కరించుకొని రాత్రి 8:30కు పురాణ మహా మంగళ హారతి మరియు శ్రీ శరణ బసవేశ్వర మరియు జగజ్జీ బసవేశ్వర భావ చిత్ర ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని, అనంతరం స్థానిక సిద్దేశ్వర దేవాలయం నందు స్వామి వారి పురాణ పటణం ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక వీరసేవ లింగాయత సంఘం సభ్యులు కోరారు.

### ఆటోలు పరిమితికి మించి

# ఎక్కించుకోవద్దు : ఎస్ఐ కేశవ్

**నందవరం ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** ఆటోలు డ్రైవర్ లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దనీ నందవరం ఎస్ ఐ కేశవ్ అన్నారు. శుక్రవారం



నందవరం లో స్థానిక పోలీస్ స్టేషన్ నందు నందవరం ఆటో డ్రైవర్ లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను తీసుకువెళ్తే ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. తాగి ఆటోలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆటోలో డెక్కులు వున్నా సీజ్ చేస్తామని, ఆర్టీవో నిబంధనల ప్రకారం ఆటోలు నడుపుకోవాలన్నారు, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడుపాలని కౌన్సెలింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో

# యానిమేటర్ల శిక్షణ కార్యక్రమం

**దేవనకొండ ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో మహిళా సమాఖ్య శ్రీ శక్తి భవన్ లో మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో చివరి మూడవ




రోజు ఎనిమరేటర్ల శిక్షణా కార్యక్రమం జరిగినది. అనం తరం వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఒక యానిమేటర్ల ఆరు చిన్న పొదుపు సంఘాల కుటుంబాల సర్వేలను ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబంధించిన అవసరాల అప్పులను ఏ నెలలో ఏ రకమైన అప్పు ఎంత అవసరమో ఆ వివరాలు సెర్ప్ యాప్ లో ఏ విధంగా అప్డేట్ చేయాలి అనే విషయాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీరు నేటినుంచి వీరికి కేటాయించిన 6 చిన్న సంఘాల సభ్యుల కుటుంబాల వార్షిక ఆర్థిక ప్రణాళికల ప్రకారం వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వెంకట్ నాయక్, ఇంచార్జ్ ఏపీఎం నరసన్న, సీసీ లు మస్తాన్, ముద్దరంగడు, ప్రభాకర్, స్వామన్న, అకౌంటెంట్ శివ, వివిధ గ్రామాల వివోఏలు, ఎనుమారేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల దోపిడీ అరికట్టాలి - ఐద్వా

**ఆలూరు(రూరల్) ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక మఠస్వామి మఠం దగ్గర రేషన్ డీలర్ ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించిన రేషన్ బియ్యంలో ప్రతి కార్డుకు 5 కేజీల బియ్యం తగ్గించి వేశారు. ఈ సందర్భంగా ఐద్వా ( మహిళా సంఘం ) జిల్లా సహాయ కార్యదర్శి షేకన్ బీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈకెవైసి ఏప్రిల్ నెల 30 వరకు పొడిగించినా, ఈకెవైసి వేసిన వారికీ కూడా ప్రతి లబ్ధిదారులు నుండి 5 కేజీల బియ్యాన్ని కోతకోయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు కుటుంబ సభ్యులందరికి బియ్యన్ని అందించినా, రేషన్ డీలర్ మాత్రం ప్రభుత్వం ఇవ్వలేదని చెబుతున్నారనీ, ఆన్లైన్ లో మొత్తం ఇచ్చినట్టు చూపిస్తుంది కాని డీలర్ మాత్రం 5 కేజీలను తక్కువ గా ఇస్తున్నాడన్నారు. తుకానికేమో మొత్తం తూకం వేస్తారు. తర్వాత 5 కేజీ లను వెనక్కి తీసుకుంటున్నారన్నారు. ఇంత బహిరంగగా దోపిడీ చేస్తుంటే అధికారులు, ప్రభుత్వం



మాత్రం నిద్రపోతు, అవినీతి ని ప్రోత్సహిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అవినీతి చేయదని పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్ట్ వద్ద రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తోంది, వైస్సార్సీపీ పార్టీ అని షిప్ సిజ్ చేయండని అన్నారనీ, ఇప్పుడు ఇక్కడ ఎవరిని సిజ్ చేయాలో పవన్ కళ్యాణ్ సమాధానం ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం తీరు చూస్తుంటే పైన పటారం లోన లొటారం అన్నటుందనీ మండిపడ్డారు. వెంటనే అవినీతికి పాల్పడున్న రేషన్ డీలర్ పై చర్యలు తీసుకొని, ప్రతి కార్డుదారునికి న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో మహిళాలందరిని సమీకరించి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టిడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వాడపల్లి ఏడువారాల వెంకన్నకు

# భక్తులు విరాళం



**ఆత్రేయపురం ఏప్రిల్ 04సూర్య న్యూస్:** ఏడు వారాలు అంటే నాకు భక్తులు విరాళం అందజేశారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి దేవరపల్లి కి చెందిన మల్లిపూడి సురేష్ , వెంకట లక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి 73,506 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి సత్కరించారు.

### ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ని మర్యాదపూర్వకంగా కలిసిన

# విద్యాశాఖ అధికారులు

**చిప్పగిరి ఏప్రిల్ 04 సూర్య న్యూస్** ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి నీ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ చిప్పగిరిలోని ఎమ్మెల్యే స్వగృహంలో



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే విరుపాక్షి తో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే విరుపాక్షి నియోజకవర్గంలో విద్యారంగంలో గానీ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తామని అధికారులకు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని కేజీబీవీ పాఠశాలలో, మోడల్ స్కూల్ లలో 10% సీట్లు పెంచి, పేద పిల్లల చదువులకు సహకరించాలని డిఈఓ శాముల కాలనీ ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు. దీంతో పేద పిల్లల చదువుల కోసం కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ లలో కచ్చితంగా సీట్లు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని డీఈఓ శామ్యూల్ పాల్ ఎమ్మెల్యే విరుపాక్షికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

### 65 కర్ణాటక మద్యం ప్యాకెట్లను

# స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హొళగుంద ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** మండలంలో అక్రమంగా రవాణా చేస్తున్న కర్ణాటక మద్యం ప్యాకెట్లను శుక్రవారం హొలగుంద ఎస్సై దిలీప్ కుమార్ మరియు పోలీసులు




పట్టుకున్నట్లు వారు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండలంలోని గజ్జహల్లి గ్రామానికి చెందిన వడ్డే కాడ సిద్ధ అనే వ్యక్తి నుండి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని స్వాధీన పరుచుకున్నామన్నారు. సుమారు 65 కర్ణాటక 90 ఎం.ఎల్ ఒరిజినల్ ఛాయిస్ విస్కీ టెట్రా ప్యాకెట్లను వారు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడైనా అక్రమంగా కర్ణాటక మద్యం అమ్మినట్లు తెలిసిన లేదా రవాణా చేసినట్లు తెలిసినా కూడా అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### హైవే రోడ్డుకు ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు

# ఇంటి పట్టాల మంజూరు చేయాలి

**మండల జనసేన పార్టీ ఇన్చార్జి రూపేష్**

**చిన్న గొట్టిగల్లు ఏప్రిల్ 04 సూర్య న్యూస్** మండలం లో తిప్పి రెడ్డి గారి పల్లె గ్రామం ఎడంవారిపల్లికి చెందిన గ్రామస్తులకు తిరుపతి మదనపల్లి హైవే రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకులు మరియు హైవే రోడ్డు కు ఇల్లు కోల్పోయిన గ్రామస్తులు మండల జనసేన ఇన్చార్జి ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి హైవే రోడ్డుకి విస్తీర్ణంలో ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు మంజూరుకు అనుమతిస్తూ చిన్న గొట్టిగల్ మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు మంజూరు చేశారు. కలెక్టర్ సానుకూలంగా





స్పందించినందుకు ఇండ్లు కోల్పోయిన గ్రామస్తులు మరియు మండల పార్టీ నాయకులు జనసేన మండల ఇన్చార్జి రూపేష్ కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తిప్పి రెడ్డి గారి పల్లి గ్రామం కమ్మపల్లిలో ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించి ఫినిషింగ్ మరియు ఇటుక బట్టీల కోసం ఆక్రమించుకున్నారని ఆ గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు తెలియజేసిన రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని తెలిపారు ఇకనైనా స్పందించి కమ్మపల్లిలో ఉన్న ప్రభుత్వ భూమిని ఇండ్లు కోల్పోయిన ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వ భూమికి ఉన్న ఫినిషింగ్ ను తొలగించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

### సైబర్ నేరాల పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండండి

**- ఎస్సై దిలీప్ కుమార్**

**హొళగుంద ఏప్రిల్ 04 సూర్య న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దిలీప్ కుమార్ మండలంలోని గజ్జహల్లి గ్రామంలో అవగాహన సదస్సును ఏర్పాటు



చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సైబర్ స్పాట్ ప్రోగ్రాం నిర్వహించి సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి, కేసు నమోదు చేసుకోవాలని దీని ద్వారా సైబర్ కేసు నమోదై పరిహరించపడుతుందన్నారు. అలాగే ప్రజలు వేసవికాలంలో అధికంగా దొంగతనాలు కూడా జరుగుతాయని వాటిపట్ల కూడా జాగ్రత్తలు వహించాలని, గ్రామంలో కొత్తగా గుర్తు తెలియని వ్యక్తులు ఒకటికి రెండుసార్లు తిరిగిన వారిపై అనుమానాలు వచ్చిన అలాంటి వారి విషయాలను వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ప్రతిష్ఠిత చారిత్రాత్మక దేవాలయమైన....

# శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయం

**రాయదుర్గం ఏప్రిల్ 04 సూర్య న్యూస్** రాయదుర్గంలో ప్రతిష్ఠిత చారిత్రాత్మక దేవాలయమైన శ్రీ ప్రసన్న వెంకట రమణ స్వామి దేవాలయ విషయమై గత 15 రోజులుగా రకరకాల వదంతులు వ్యాప్తి చేయడం జరిగింది. కొంత మంది పనికట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని విశ్వ హిందూ పరిషత్ ప్రజలకు తెలియజేస్తున్నది. మీ సొంత ప్రయోజనాల కోసం స్వార్ధ ప్రయోజనాల కోసం మీ రాజకీయ ఉనికి కోసం భక్తుల మనోభావాలతో చలగాటం ఆడొద్దని విశ్వ హిందూ పరిషత్ సూచిస్తున్నది. దేవాలయంలో విగ్రహాలు కదులు తున్నందున వాటికి దిగ్బంధనం పోసి సరి చేయడం తప్ప ఎటువంటి తప్పిదాలు జరగలేదని, దీనిపై ప్రజలు భక్తులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నది. అయితే విగ్రహాలను సరిచేసే కార్యక్రమం కొంతమంది ఆధ్వర్యంలో మాత్రమే జరిగినందువల్ల దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది స్వార్థపరులు దేవాలయ ప్రతిష్టను కూడా లెక్కచేయకుండా హిందూ సంస్కృతి సాంప్రదాయాలను లెక్కచేయకుండా దుష్ప్ర చారం చేయడమైనదని హిందూ బంధువులు ఇలాంటి దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని విశ్వ



హిందూ పరిషత్ కోరుతున్నది. ఇలాంటి కార్యక్రమాల్లో ఆలయ ఈవో మరియు ఆలయ కమిటీ విస్తృతంగా ప్రజల భాగస్వామ్యంతో చేయాలని విశ్వ హిందూ పరిషత్ సూచిస్తున్నది. గోరంత విషయాన్ని కొండంత చేసి చూపుతూ ఆలయంలో ఏదో జరిగిపోయింది అని ప్రజల్లో భయాందోళన సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడడం సరికాదని, దేవుడి విగ్రహాలు కూర్చోబెట్టిన రాతి ఫలకం (సోమసూత్రం) కదిలించకుండా నిధులు ఎలా తీస్తారని, ఇలాంటి అర్థం లేని అనాలోచిత ఆరోపణలు చేయడం తగదని విశ్వ హిందూ పరిషత్ హితవు చెబుతున్నది. ఇటీవల సదరు దేవాలయ కోనేరును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తే ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా స్పందించలేదనే విషయాన్ని విశ్వ హిందూ పరిషత్ గుర్తు చేస్తున్నది. దేవాలయాల అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్ర మాలపై హేళనగా మాట్లాడిన కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు ఇలాంటి చిన్న విషయాలను పెద్దదిగా చేసి ప్రజల్లో అనవసర ఆందోళన పెంచవద్దని, భక్తుల మనోభా వాలను దెబ్బతీయవద్దని విశ్వ హిందూ పరిషత్ తెలియజే స్తున్నది. ఈ విషయంలో భక్తులు మరియు రాయదుర్గం ప్రజ లు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నది. ఈ పత్రిక సమావేశంలో అధ్యక్షులు దేవిరెడ్డి పల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మా మాదుగొండే మల్లికార్జున, బజరంగ్దళ్ సంయోజక్ తట్టే నాగేష్, సత్సంగ ప్రముఖ గటకారి సాయి ప్రసాద్ ఉపాధ్యక్షులు వగ్గా ఆంజనేయులు, వ్యవస్థా ప్రముఖ మహేష్, దొడగట్ట తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 05 ఏప్రిల్, 2025

## ఆయా మండలాలలో భూ సేకరణకు సంబంధించిన
# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లాకలెక్టర్ టి. ఎస్. చేతన్**

**పుట్టపర్తి** : జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.



గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహ దారులు, వివిధ భూ సేకరణ సంబం ధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. ప్యాకేజీ 2 క్రింద పెదబల్లి మరియు కప్పలబండ భూసేకరణకు సంబంధించి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాంటి పెండింగ్లో లేకుండాసత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కదిరి బైపాస్ రోడ్డు పనులు త్వరితగతినపూర్తి చేయాలని ఆదేశించారు. కూటగుళ్ల ఆర్ ఓ బి,716- జిబి గోరంట్ల- కొత్తపల్లి, గోరంట్ల- హిందూపురం ప్యాకేజీ నెంబర్ 42 పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, బి నాగరాజు, ఎల్ సుజాత, గిడ్డయ్య, చిలమత్తూరు డిటి, జగన్నాథ, ఓ డి సి, బుక్కపట్నం, కదిరి ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించి
# సేఫ్‌గా ప్రయాణం చేయండి

**కూడేరు యు.పి.ఎస్ సి.ఐ రాజు**

**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కూడేరులో హెల్మెట్ ధరింపు**

**ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన... వాహనాల తనిఖీ**



**కూడేరు** : జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కూడేరు సి.ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై వాహనచోదకులకు అవగాహన చేశారు. కూడేరు- అనంతపురం రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని... రోడ్డు సేఫ్టీ ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

# శక్తి మొబైల్ యాప్ సేవలతో మహిళలు, చిన్నారులకు భద్రత

**బెలుగుప్ప ఎస్సై శివ**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో బెలుగుప్పలోని ఎస్ఎస్వీఎన్ పాఠశాలలో**

**శక్తి మొబైల్ యాప్ సేవలపై అవగాహన**



**బెళుగుప్ప** : శక్తి మొబైల్ యాప్ సేవలతో మహిళలు, చిన్నారులు భద్రత పొందవచ్చని బెళుగుప్ప ఎస్సై జి శివ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ఆదేశాలతో బెళుగుప్ప మండల కేంద్రంలోని ఎస్ ఎస్ వి ఎన్ పాఠశాల విద్యార్థులకు శక్తి మొబైల్ యాప్ సేవల గురించి అవగాహన చేపట్టారు. అత్యవసర పరిస్థితులలో శక్తి మొబైల్ యాప్ సేవలను వినియోగించుకోవచ్చో క్షుణ్ణంగా వివరిం చారు. ప్రతి ఒక్కరూ ఉమెన్ సేఫ్టీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, అత్యవసర సమయంలో తక్షణ సహాయం పొందేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## అన్నమయ్య రాయచోటి -మదనపల్లి రూట్లో బైక్‌పై స్టంట్ చేసిన
# ఇద్దరి యువకులపై కేసు నమోదు..

**అన్నమయ్య** : అన్నమయ్య జిల్లా రాయచోటి రాయచోటి మదనపల్లి రూట్లో స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్ లు చేస్తూ ఉండేటువంటి ఇద్దరు యువ కులపై కేసు నమోదు



చేసామని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడమైనదని పోలీస్ లు తెలిపారు యువకుల పై డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణంగా మరియు యువకులకు బండిని ఇచ్చిన యజమానిని కూడా ముద్దాయిగా చేర్చడం జరిగింది. రాయచోటి ప్రజలందరికీ మరొకసారి పోలీస్ తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కూడా ఎలాంటి బైక్స్ ఇవ్వద్దని తద్వారా వారు అధివేగంగా ప్రయాణించి ఏదైనా జరిగిన ఎడల అది ఆ తల్లిదండ్రులకే బాధను కలిగిస్తుంది ,దీని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్త వహించవలసిందని పోలీసులు కోరారు.

## గౌనీ పల్లి శ్రీ కోదండ రామాలయనికి సిద్ధ గంగప్ప ,పార్వతమ్మ దంపతులు ఆధ్వర్యంలో
# ముత్యాల హారాలు వితరణ



**ఓబుళ దేవర చెరువు** : మండలంలోని అల్లాపల్లి గ్రామపంచాయతీ గౌనిపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం లో శ్రీ సీతారాముల, భారత,ఆంజనేయ స్వామి విగ్రహాలకు హిందూపూర్ కు చెందిన సిద్ధ గంగప్ప పార్వతమ్మ దంపతుల ఆధ్వర్యంలో రామాలయం ముందర దాదాపు 30 వేల రూపాయలు విలువ చేసే రేకుల షెడ్డుఏర్పాటు,ముత్యాల హారాలు(4) గౌని పల్లి గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర మహాలక్ష్మి, రాఘవేంద్ర దీప, అభి విఘ్నేశ్వర ,ఆదిత్య విఘ్నేశ్వర, నీలంజన్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా జలాలతో జిల్లా రైతులను ఆదుకోండి

**హిందూపురం ఏప్రిల్0 4సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరువు ప్రాంతానికి సాగు తాగు నీరు అందించి ఆదుకోవడమే కాకుండా పిల్ల కాలువలతో పంటల సాగుకు చర్యలు చేపడతామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు కరువు జిల్లా శ్రీసత్యసాయిని వదిలి స్వంత నియోజకవర్గం అయిన కుప్పంకు నీటిని తరలించడం ఏమిటని జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్యయాదవ్ మండిపడ్డారు. గురువారం సాయంత్రం సిపిఐ కార్యదర్శి శివప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వేమయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా నీటిని సాగుకు వదులకుపోగా కాలువ లైనింగ్ పనులు సిమెంట్ ర్యాంపులు ఏర్పాటు చేయాలని రూ.3 వేలు కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన మాటల్లో పొంతన లేదన్నారు. అభివృద్ధికి సిపిఐ పార్టీ అడ్డం కాదని, పనులు ఎప్పుడు చేస్తారో ఎప్పుడు ముగిస్తారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. కరువు జిల్లా అయిన సత్యసాయిలో రూ2.60 లక్షల ఎకరాలకు సాగునీరు. తాగునీరు ఎప్పడిస్తారో చెప్పాలని అంతేకాకుండా చెరువులు నదులు కుంటలకు నీటిని పంపాలని డిమాండ్ చేసారు. అయితే గతనెల మార్చి 8న పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన మహాధర్నా విజయవంతమైందని రాష్ట్ర ప్రభుత్వం రూ.4లక్షలతో పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారన్నారు. అయితే పేదలకు నిర్మించే ఇంటికి నాణ్యమైన ఇసుక, ఇనుమును అందిం్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70-80 శాతం పూర్తి అయిన ఇళ్లును కూడా పూర్తి చేయాలన్నారు. టిడ్కో లబ్దిదారుల పరిస్థితి చాలా ఇబ్బందిగా వుందని, 2014లో రూ.25 వేల నుంచి రూ.50 వేలు అప్పులు చేసి తిప్పలు పడుతున్న లబ్దిదారులు ప్రస్థుతం వారికి బ్యాంకులో తెచ్చిన అప్పుల నుండి డిమాండ్ నోటీసులు వస్తున్నాయని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై



వుందన్నారు. టిడ్కో ఇళ్లతో పాటు గ్రామీణా ప్రాంతాలలో ఇళు ్లలేని పేదలకు వెంటనే ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టక పోతే లబ్దిదారులతో కలిసి రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్కుమార్, సహాయ కార్యదర్శి గౌతమ్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు పవనకుమార్ తదితరులు పాల్గొన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరువు ప్రాంతానికి సాగు తాగు నీరు అందించి ఆదుకోవడమే కాకుండా పిల్ల కాలువలతో పంటల సాగుకు చర్యలు చేపడతామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు కరువు జిల్లా శ్రీసత్యసాయిని వదిలి స్వంత నియోజకవర్గం అయిన కుప్పంకు నీటిని తరలించడం ఏమిటని జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్యయాదవ్ మండిపడ్డారు. గురువారం సాయంత్రం సిపిఐ కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వేమయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా నీటిని సాగుకు వదులకుపోగా కాలువ లైనింగ్ పనులు సిమెంట్ ర్యాంపులు ఏర్పాటు చేయాలని రూ.3 వేలు కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన మాటల్లో పొంతన లేదన్నారు. అభివృద్ధికి సిపిఐ పార్టీ అడ్డం కాదని, పనులు ఎప్పుడు చేస్తారో ఎప్పుడు ముగిస్తారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. కరువు జిల్లా అయిన సత్యసాయిలో రూ2.60 లక్షల ఎకరాలకు సాగునీరు. తాగునీరు ఎప్పడిస్తారో చెప్పాలని అంతేకాకుండా చెరువులు నదులు కుంటలకు నీటిని పంపాలని డిమాండ్ చేసారు. అయితే గతనెల మార్చి 8న పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన మహాధర్నా విజయవంతమైందని రాష్ట్ర ప్రభుత్వం రూ.4లక్షలతో పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారన్నారు. అయితే పేదలకు నిర్మించే ఇంటికి నాణ్యమైన ఇసుక, ఇనుమును అందిం్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70-80 శాతం పూర్తి అయిన ఇళ్లును కూడా పూర్తి చేయాలన్నారు. టిడ్కో లబ్దిదారుల పరిస్థితి చాలా ఇబ్బందిగా వుందని, 2014లో రూ.25 వేల నుంచి రూ.50 వేలు అప్పులు చేసి తిప్పలు పడుతున్న లబ్దిదారులు ప్రస్థుతం వారికి బ్యాంకులో తెచ్చిన అప్పుల నుండి డిమాండ్ నోటీసులు వస్తున్నాయని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. టిడ్కో ఇళ్లతో పాటు గ్రామీణా ప్రాంతాలలో ఇళ్లులేని పేదలకు వెంటనే ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టక పోతే లబ్దిదారులతో కలిసి రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్కుమార్, సహాయ కార్యదర్శి గౌతమ్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు పవనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుము దొంగలు అరెస్ట్

**మహానంది ఏప్రిల్ 04 సూర్య న్యూస్ :** గాజులపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఇనుము దొంగలను అరెస్టు చేసినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ సుమారు ఒక కిలోమీటర్ మేర రైల్వే ట్రాక్ కి సపోర్ట్ గా ఇవినుప రాడ్డు లతో ఏర్పాటు చేసిన బారికేడ్ లను పీకి సుమారు రూ.1,10,000/- విలువ కలిగిన 1.5 టన్నుల ఇనుప రాడ్డు లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకు పోయినారు అని సైట్ ఇంజనీర్ సుమంత్ కుమార్ శనివారం మహానంది పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చెయ్యగా మహానంది పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసుకొని, విచారణలో భాగంగా శుక్రవారం ఉదయం సీతారామాపురం గ్రామం వెలుపల గల కాశిరెడ్డి నాయన గుడి వద్ద మహానంది మండలం, గోపవరం గ్రామానికి చెందిన పిన్నాపురం తిరుమలేసు, నాగసరపు అశోక్, , మాచెర్ల ఆది కేశవ, షేక్ సద్దాం హుస్సేన్ మరియు ఔక్ శివ అను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 240 ఇనుప రాడ్డు లను (వాటి బరువు సుమారు 1.5 టన్నులు) సీజ్ చేసి సదరు ఐదు మంది ముద్దాయి లను నంద్యాల కోర్టు లో హాజరు పరిచారు. గోపవరం గ్రామానికి చెందిన చెవుల విక్రమ్ అను అతనిని అరెస్ట్ చేయవలసి ఉన్నది అని ఎస్సై రామ్మోహన్ రెడ్డి అన్నారు.

## చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ను సందర్శించిన
# న్యాయమూర్తి



**కర్నూలు ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం రోజు కర్నూలు నందు గల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల సంరక్షణ మరియు రక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షిం చారు.వదిలి వేయ భడిన పిల్లల పునరావాసం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల కు సంభందించిన ఫిర్యాదులు మరియు కేసులను విచారించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం, మెంబర్స్, న్యాయవాది లక్ష్మి నారాయణ ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో...
# 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది

**నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద జావళి**

**నంద్యాల ఏప్రిల్ 04 సూర్య న్యూస్** నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లు అనగా నంద్యాల టౌన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మహనంది,



బండిఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం మరియు గడివేముల పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఉత్సవాలు , ధర్నాలు ,రాస్తా రోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవలయును. సభలు, ఊరేగింపులు మరియు బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కావున పై పేర్కొన్న షరతులకు సంబంధించిన ఏదైనా ఉల్లంఘన చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది మరియు ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది మరియు పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఆమె తెలిపారు.

# విద్యార్థులపై లాఠీ ఛార్జ్,అరెస్టు సిగ్గు చేటు

**ప్రభుత్వం తక్షణం వెనక్కి తగ్గాలి: ఐసా రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు**

**యూనివర్సిటీ భూముల కోసం పోరాడిన వారిపై కేసులా: ఐసా జిల్లా కార్యదర్శి ఎస్.నాగార్జున**

**కర్నూలు ఏప్రిల్ 04సూర్య న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (AISA) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో




ఐసా రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు జిల్లా కార్యదర్శి ఏస్.నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల విద్యా భూమిని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగిం చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని విద్యార్థులతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వమైనా పతనమవక తప్పదు. ఒకవైపు మాది ప్రజాస్వామ్య ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్నా సీఎం రేవంత్ రెడ్డి నేడు హెచ్‌సీయూ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఐసా నాయకులపై మరియు విద్యార్థులు, ప్రొఫెసర్లపై కేసులు, లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యమా?అని ప్రశ్నించారు అక్రమ చర్యలను వెంటనే నిలిపివేయాలి. యూనివర్సిటీ విద్యా భూములను విద్యార్థుల కోసమే ఉంచాలి అని డిమాండ్ చేశారు.విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి. ప్రజా విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నాలను ఆపాలని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో AISA యూనివర్సిటీ నాయకులు సురేష్,సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ కు సంబంధించిన యూనిట్లను సకాలంలో
# గ్రౌండింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం ఏప్రిల్ 04 సూర్య న్యూస్** -బీసీ/ ఈడబ్ల్యుఎస్/ కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ/ ఈడబ్ల్యుఎస్/ కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్ల గ్రౌండింగ్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 11వ తేదీన నిర్వహించే మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బీసీ/ ఈడబ్ల్యుఎస్/ కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్లను గ్రౌండింగ్ చేయాలన్నారు. జిల్లాకు మొత్తం 1,728 యూనిట్ల లక్ష్యాన్ని కేటాయించగా, ఇప్పటివరకు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోల నుంచి 1,571 యూనిట్లు బ్యాంకులకు పంపించడం



జరిగిందన్నారు. మిగిలిన యూనిట్లను ఎంపీడీవోలు, కమిషనర్లతో ఫాలోఅప్ చేసి బ్యాంకులకు త్వరితగతిన పంపించాలన్నారు. కేటాయించిన గడువులోపు యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా చూడాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 7వ తేదీలోపు బ్యాంక్ మేనేజర్లు లబ్ధిదారు లకు రెండు అకౌంట్లను ఓపెన్ చేయా లని, ఈ విషయమై మానిటర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎల్డిఎం బ్యాంకు డిఎల్డివో మానస శ్వేత, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.